




16లో




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 23, ఏప్రిల్ 2026 | 16 పేజీలు


## కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడొద్దు

గతేడాది కొనుగోళ్ల ఆధారంగా ఏర్పాట్లు చేయండి కేంద్రాల వద్ద టార్పాలిన్ తప్పనిసరి

మండలాల్లో అధికారులు సంయుక్త తనిఖీలు చేయండి : కలెక్టర్ చిత్రా మిశ్రా
















# హుజురాబాద్ డిపోలో.. కదలని బస్సులు..

**కష్టాలపాలైన ప్రయాణికులు..**

**డిపో ముందు బైఠాయించి ఆందోళన చేసిన ఆర్టీసీ కార్మికులు..**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త;;;*

తెలంగాణ రాష్ట్రంలో చాలా సంవత్సరాలుగా కార్మికుల అపరిశకృత సమస్యల సాధనకై గత రెండు సంవత్సరాలుగా ఆర్టీసీ జెఎసి నేతల సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికి ఎలాంటి స్పందన లేకపోవడంతో గత నెల రోజుల క్రితం రాష్ట్ర ఆర్టీసీ జెఎసి నేతలు ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చారు. అయినప్పటికి ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో బుధవారం అర్ధరాత్రి నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 97 డిపోలలో సమ్మె సైరన్ మోగింది. దానిలో భాగంగానే కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో అర్ధరాత్రి నుండి 65బస్సులు 67 రూట్లలో తిరగడం బంద్ కావడంతో వేలాది మంది ఆర్టీసీ ప్రయాణికులు మండుతున్న ఎండల్లో అష్టకష్టాలపాలయ్యారు. డిపో నుండి ఒకే ఒక ప్రైవేట్ హెర్ పర్చేస్ కదలినప్పటికి అంతగా ఫలితాన్ని ఇవ్వలేకపోయింది. హుజురాబాద్ ఆర్టీసీ డిపో ముందు కార్మికులు మహిళలు, పురుషులు నేలపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఈ కార్మికుల సమ్మెలో ఆర్టీసీ జెఎసి నేతలు టిఎస్ సింగ్, అశోక్ బాబు, ఎం రమేష్‌లు మాట్లాడుతూ ఎంతోకాలంగా ఆర్టీసీ కార్మికుల సమస్యలు అపరిశకృతంగా ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మెలో పాల్గొన్నట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, ఆర్టీసీ యాజమాన్యానికి వ్యతిరేకంగా వారు నినాదాలు కొనసాగించారు. అసెంబ్లీ సాధారణ ఎన్నికలకుముందు ఆర్టీసీ కార్మికులకు ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని, అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేస్తామన్న డిమాండ్‌లను ప్రభుత్వం వాటిని పిట్టించుకోవాలని జెఎసి నేతలు ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో ఆర్టీసీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాధిరిగా ప్రభుత్వం నిమగ్నం చేస్తామని అన్న హామీలు అటకెక్కా యని వారు అన్నారు. ఆర్టీసీలో కార్మిక సంఘాలు లేకపోవడం వల్ల తమ సమస్యలను ప్రజాస్వామ్య పద్దతిలో ప్రభుత్వం ముందుకు యజమాన్యం ముందుకు తీసుకెళ్లలేకపోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద జిరో టికెట్‌పై మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని నూరు శాతం అమలు చేస్తున్నామని, ఉద్యోగులకు, కార్మికులకు ఆర్టీసీలో ఎంత నష్టం వచ్చిన అమలు జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం జిరో టికెట్‌కు చెల్లించవల్సి న సుమారు మూడు వేల కోట్ల సొమ్మును ఇప్పటి వరకు సంస్థకు చెల్లించకపోవడంతో ఆర్టీసీ సంస్థ తీవ్ర ఇబ్బందుల్లో పడిందన్నారు. ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల మహిళలు మాత్రమే ఉచిత బస్సుల్లో ప్రయాణిస్తున్నారని, పురుషులకు కూర్చుండే స్థానం లేకపోవడంతో వారు ఇబ్బందులకు గురవుతున్నారని జెఎసి నేతలు వాపోయారు. ఈ పథకం వల్ల డ్రైవర్లు, కండకర్లు సైతం తీవ్ర ఇబ్బందులకు గురవతున్నారన్నారు. ఆర్టీసీ సంస్థలో రిటైర్‌మెంట్ అయిన కార్మికులకు ప్రభుత్వం అందించవల్సి న బెనిఫిట్స్ ఇవ్వడం లేదన్నారు. సమ్మెకు నోటిసు ఇచ్చి 45రోజులు దాటిన కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడం తమ మనస్సులను కలిచివేసిందన్నారు. బస్సులు బయటకు రాకపోవడం వల్ల ప్రజలు పడుతున్న బాధలను తాము అర్థం చేసుకుంటున్నామని, ఒక్క హుజురాబాద్ డిపోలోనే 4-6 లక్షల రూపాయల లోపు ఆర్టీసీకి నష్టవాటిల్లిందన్నారు. తమ కుటుంబాలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, మాకు చెల్లించవల్సి న బకాయిలు వెంటనే చెల్లించాలని ఆర్టీసీ జెఎసి నేతలు డిమాండ్ చేసారు. బంద్ వల్ల బస్సులు బయటకు రాకపోవడంతో హుజురాబాద్ నుండి హైద్రాబాద్, కరంనగర్, వరంగల్, నిజామాబాద్, అదిలాబాద్, హుజురాబాద్ రూట్లలో జమ్మికుంట, సుల్తానాబాద్, పర్కాల మొగుళ్లపల్లి, వీణవంక ప్రాంతాలు బస్సులు నడవకపోవడంతో ప్రయాణ ప్రాంగణాలు వెలవెలబోయాయి. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వాసంశెట్టి మాధవి, సిఐలు కర్ణాకర్, పులి వెంకటల్ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో వద్ద, బస్టాండ్‌ల వద్ద గట్టి పోలీసు భద్రత ఏర్పాట్లు చేపట్టారు.



# జీవితం విరక్తి చెంది యువకుడి బలవన్మరణం

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*



జీవితం మీద విరక్తి చెంది ఉరిసుకొని మృతి చెందిన యువకుడి మరణం ఆ కుటుంబం లో తీరని విషాదం మిగిల్చిం ది.పోలీసులు, కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన చొప్పదండి అభిలాష్ (22) అను యువకుడు ఇంటర్ మొదటి సంవత్సర చదివి ఇంటి వద్దే ఉంటూ వెల్డింగ్ పనులకు వెళ్తుండేవాడు. అయితే గత ఒక నెల రోజులుగా ఎలాంటి పనులు చేయకుండా మద్యం త్రాగుతూ తిరుగుతూ ఉండేవాడు. కుటుంబ సభ్యులు మందలించినప్పటికీ తన ప్రవర్తనలో ఎటువంటి మార్పు లేదు.మంగళవారం రాత్రి సమయంలో సుమారు ఎనమిది గంటల ప్రాంతం లో మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. ఈ సందర్భంగా అతని తండ్రి ఎందుకు అధికంగా మద్యం సేవిస్తున్నావని మంద లించగా, దానిని మనసులో పెట్టుకుని క్షణిక ఆవేశంలో, మద్యానికి బానిస అయిన అతడు" జీవితంపై విరక్తి చెంది గొల్లపల్లి తిరుపతయ్య,చింతిరెడ్డి శేఖర్ రెడ్డి వారి పొలం గట్టు పై ఉన్న వేప చెట్టుకు మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత చీరతో ఉరి వేసుకుని మరణించాడని తెలిపారు.మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దూలం పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.

## లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు:

# 140 వాహనాల సీజ్

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిపై ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ప్రత్యేకంగా టీవీఎస్ ఎక్సెల్ వాహనాలు వినియోగించేవారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండడంపై స్పెషల్ డ్రైవ్ కొనసాగింది. బుధవారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వయనిస్తున్న టీవీఎస్ ఎక్సెల్ వాహనదారులను పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.ఈ తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు లేని 140 వాహనాలను తాత్కాలికంగా నిర్బంధించి, ఎంవీ యాక్ట్ ప్రకారం జరిమానాలు విధించారు. అనంతరం వాహనదారులకు పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం ప్రమాదకరమని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలో రహదారి భద్రత కోసం ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ట్రాఫిక్ ఏసీపీ స్పష్టం చేశారు. ఈ స్పెష ల్ డ్రైవ్ లో ఏసీపీ వెంట ట్రాఫిక్ సీఐ సంజీవ్, అంజయ్య సిబ్బంది పాల్గొన్నారు.



# లారీని ఢీ కొట్టిన బస్సు 24 మందికి గాయాలు

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో కొన్ని అపశృతులు చోటు చేసుకున్నాయి. కార్మికుల సమ్మె నేపథ్యంలో ప్రయాణికులకు అద్దె బస్సులు, కాంట్రాక్టు బస్సులను ఆశ్రయించడంతో రవాణా సౌకర్యానికి ఆటంకం లేనప్పటికీ ప్రమాదాలు జరగడం ఆందోళన కలిగిస్తుంది. బుధవారం ఉదయం వరంగల్ కు వెళ్లాల్సిన బస్సు బైపాస్ సమీపంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద లారీని ఢీకొట్టడంతో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో బస్సు ముందు భాగం దెబ్బతినగా బస్సులో ప్రయాణిస్తున్న 24 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. అద్దె బస్సు కావడం, డ్రైవర్ పరిమితికి మించిన వేగంతో వెళుతుండగా అదుపుతప్పి లారీని ఢీ కొట్టినట్టు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాదం సమయంలో బస్సులో ఉన్న ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు స్థానికుల సహకారంతో క్షతగాత్రులను హుటాహుటిన చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఎక్కువమంది జిల్లా కేంద్రానికి చెందిన వారే ఉండడం తలకు కాళ్లు చేతులకు గాయాలు కావడం తో కొందరు పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు. గాయపడిన వారి బంధువులకు పోలీసులు సమాచారం అందించడంతో ఆసుపత్రిలోకి చేరుకున్న కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించారు. జరిగిన ఘటనపై నరేందర్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బస్సును అజాగ్రత్తగా నడిపి ప్రమాదానికి కారణమైన డ్రైవర్ శ్రీధర్ పై కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాంచందర్ రావు తెలిపారు.




## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో ఎల్ఐసీ ఏజెంట్ మృతి.....

**బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్... .**

**.రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేత...**

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఎల్ఐసీ ఏజెంట్ కుసుమ శ్రీనివాస్ అకాల మరణం చెందడం తోటి ఏజెంట్లను, కుటుంబ సభ్యులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. జీవిత బీమా ద్వారా ఎందరికో భరోసా కల్పించిన శ్రీనివాస్ ఆకస్మిక మరణం అందరినీ కలచివేసింది. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చలించిపోయారు.కుసుమ శ్రీనివాస్ హుజురాబాద్ బ్రాంచ్ ఎస్ఓ జమ్మికుంట పరిధిలోని ఎల్ఐసీ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో క్రియాశీలక సభ్య డిగా కొనసాగుతున్నారు. సహచర ఏజెంట్లతో ఎంతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, వృత్తిలో నిబద్ధతతో పని చేసేవారు. ఆయన మరణం



సంఘానికి తీరని లోటు. కష్టకాలంలో తోటి సభ్యుడి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో అసోసియేషన్ వెంటనే స్పందించింది.బుధవారం శ్రీనివాస్ భార్య, పిల్లల సమక్షంలో అసోసియేషన్ తరఫున 25 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షులు వంజాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నరసింహారెడ్డి, డైరెక్టర్ కొండ తిరుపతి, సంఘ సభ్యులు వడ్డే రమేష్, నాగవెల్లి శ్రీనివాస్, బుచ్చి రాములు ఈ కార్యక్రమంలో పాల్గొని బాధిత కుటుంబాన్ని ఓదార్చారు.ఈ సందర్భంగా అధ్యక్షులు వంజాల ప్రభాకర్ మాట్లాడుతూ శ్రీనివాస్ మరణం మనందరికీ తీరని దుఃఖాన్ని మిగిల్చిందని అన్నారు. కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబానికి మేమంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆర్థిక సాయం చిన్నదే అయినా, ఆపదలో ఆదుకోవడం మన సంఘ లక్ష్యమని తెలిపారు. ప్రతి ఏజెంట్ కష్టసుఖాల్లో పాలుపంచుకోవడమే అసోసియేషన్ ప్రధాన ఉద్దేశమని గుర్తు చేశారు.కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతూ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి క్లిష్ట సమయంలో మీరు అందించిన తోడ్పాటు మాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని వారు భావోద్వేగానికి గురయ్యారు. కుసుమ శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హుజురాబాద్ బ్రాంచ్ సభ్యులు ప్రార్థించారు. రోడ్డు ప్రమాదాలు నిండు ప్రాణాలను బలితీసుకుంటున్నాయని, ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

# ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం కృషి చేస్తుంది

**ఒక్కరోజులోనే రూ.కోటికి పైగా**
**ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ**
**ప్రభుత్వ విప్ వేములవాడ**
**ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్**
**జువ్వాడి నర్సింగరావు**



**కోరుట్ల, ప్రభాతవార్త :**

ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. కోరుట్ల పట్టణ జివిస్ గార్డెన్ లో బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో ఇంత భారీ మొత్తంలో ఒక్కరోజులోనే కోటి రూపాయలకు పైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే బుధవారం పంపిణీ చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందుకు నిదర్శనం అన్నారు. ఒక్క రోజులోనే ఒక కోటి 5 లక్షల 46 వేల రూపాయల విలువగల 315 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహానిధి ద్వారా లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. నిస్సహులకు సహాయం అందజేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు స్వాతంత్ర్య వచ్చిన తర్వాత పేదల సంక్షేమం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే పార్టీ ఏదైనా ఉందా అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రస్తుత రాష్ట ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ అభివృద్ధి సంక్షేమ పథకాలు మాత్రం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత 60 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ 75 వేల కోట్లు అప్పు చేస్తే పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ పార్టీ 8 లక్షల కోట్ల అప్పులు చేసిందని కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిందని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన నాడు మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీ దేనన్నారు. వారు చేసిన అప్పులకు నెలకు 6 వేల కోట్ల రూపాయలు అప్పు కడుతున్నామన్నారు. ఓ పక్క ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో నిరంతరం కొనసాగిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో శ్రీరాంసాగర్, నాగార్జునసాగర్, పోచంపాడు, ఎల్లంపల్లి వంటి అనేక ప్రాజెక్టులను నిర్మిస్తే గడిచిన 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని, అది కూడా నాణ్యత లోపంతో నేడు కుంగిపోయి కూలిపోయే పరిస్థితిలో ఉందన్నారు. బిఆర్ఎస్ నేతలు కేవలం డబ్బులు సంపాదించడం ఆస్తులు సంపాదించుకోవడం కోసమే పాలన చేశారే తప్ప ప్రజల అభివృద్ధి సంక్షేమం పట్ల ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో సుమారు 1600 మందికి 6 కోట్ల 50 లక్షలు పైచిలుకు పేద మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకోవడం జరిగిందని ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స కోసం ఖర్చు అయిన డబ్బులను అందజేయడమే ముఖ్యమంత్రి సహాయనిధి ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ షాహిద్ ఉల్ ఆహాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, వివిధ మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు పలువురు కౌన్సిలర్లు వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ అధ్యక్షుడు కార్గే దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బి జె పి నాయకులు

**కథలాపూర్ ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో బుధవారం మల్లికార్జున్ ఖర్గే దిష్టిబొమ్మ దగ్ధం చేశారుకాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.చెన్నైలో జరిగిన కార్యక్రమంలో, ఖర్గే ప్రధాని మోదీని ఉద్దేశించి రాజకీయ ఉగ్రవాది అని వ్యాఖ్యానించారని ప్రధానిని ఉగ్రవాదితో పోల్చడంపై కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్రంగా స్పందిస్తు దిష్టిబొమ్మ దహనం చేశారు అనంతరంమండల అధ్యక్షులు మల్యాల మారుతి మాట్లాడుతూ ఖర్గే వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని, దీనికి ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి,జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ మహేష్, ఉపాధ్యక్షులు జిల్లా సత్యం,బీజేవైఎం మండల అధ్యక్షులు ఆరే శివ,తెడ్డు మహేష్, కాసోజీ ప్రతాప్,కల్లెడ ప్రసాద్, లకావత్ రాజేందర్,నవీన్, రాజం,రాంనాయక్,రాజేందర్,రాజేష్ పాల్గొన్నారు.

## కూలీల హాజరు పెరగాలి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలంలోని వెంకటాపూర్, గుమ్లాపూర్ గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ వోదెల రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల ప్రగతి, కూలీల హాజరు, పనుల నాణ్యతను పరిశీలించారు.ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కూలీల హాజరు మరింత పెరగాలని, నమోదు చేసిన కూలీలు క్రమం తప్పకుండా పనులకు హాజరు కావాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కూలీలకు తెలిపారు. పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎలాంటి లోపాలు లేకుండా పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఎన్ఎంఎంఎస్ ద్వారా హాజరు నమోదు ఖచ్చితంగా చేయాలని, కూలీలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. టెక్నికల్ అసిస్టెంట్ దారాసింగ్, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్, సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాలు, అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ సమీక్ష

**భీమారం, ప్రభాతవార్త:**

భీమారం మండలంలో జరుగుతున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులు, పన్నుల వసూళ్లు, తాగునీటి సరఫరా, పంచాయతీరాజ్, ఎన్ఆర్ఇజిఎస్ పనులపై జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ బుధవారం సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను సందర్శించిన ఆయన, లబ్ధిదారులతో మాట్లాడి పనుల పురోగతిని తెలుసుకున్నారు. ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులు సకాలంలో అందుతున్నాయా అని విచారించారు. ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి గృహప్రవేశాలు చేసుకోవాలని సూచించారు. అనంతరం భీమారం ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ పనుల నాణ్యత, వేగవంతం, పన్నుల వసూళ్లు, తాగునీటి సరఫరా, పంచాయతీరాజ్, ఎన్ఆర్ఈజీఎస్ పనులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ గృహాలను నిర్దేశిత కాలపట్టికలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక, పరిపాలనా సహకారం అందించాలని సూచించారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడవద్దని స్పష్టం చేశారు. గ్రామపంచాయతీల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడానికి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని, ప్రతి గ్రామంలో తాగునీటి సరఫరా నిరంతరం ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను అధికారులు ఫీల్డ్ స్థాయిలో నిరంతరం పర్యవేక్షించి ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో నీరజతో పాటు మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త

## ఫ్లోర్ లీడర్ గా రుద్ర సుజాత

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల మునిసిపల్ ఫ్లోర్ లీడర్ గా రుద్ర సుజాత, పార్టీ విప్ గా కలాల రాధ సాయి చంద్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఇందూరి తిరుమల వాసు, సెక్రటరీ గా గూగులోతి శ్రీకాంత్ ను నియమించినట్లు భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రరావు తెలిపారు. ఇట్టి నియమకానికి సహకర్నిచినా రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్ర రావు, పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్.అనూప్ రావు , జిల్లా అధ్యక్షులు డాక్టర్ యాదగిరి బాబు, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ ,కోరుట్ల బీజేపీ పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మి నారాయణ లకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా నియామకమైన వారికి డాక్టర్.అనూప్ రావు శాలువాతో సత్కారించారు.

## ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున కార్గే దిష్టిబొమ్మ దగ్ధం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కోరుట్ల బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే దిష్టి బొమ్మను బుధవారం దగ్ధం చేశారు. భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీనీ తీవ్రవాది అంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన ఏఐసీసీ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే దిష్టి బొమ్మ దగ్ధం చేసినట్లు పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మినారాయణ తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే వయసు ఎక్కువ కావడం తో మతి భ్రమించి నోటికి ఏదీ వస్తే అది మాట్లాడం సరికాదని, కాంగ్రెస్ పార్టీ జాతీయ ముఖ్య నాయకులు కార్గే నీ ఒక మంచి హాస్పిటల్ లో చూయించి ఏఐసీసీ పదవి నుండి తొలగించాలన్నారు. భారతీయ జనతా పార్టీ, నాయకులు గురించి గాని నోటికొచ్చింది మాట్లాడితే కాంగ్రెస్ నాయకుల ఇళ్ళముందు వల్ల దిష్టి బొమ్మలను దహనం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కోరుట్ల పట్టణ కౌన్సిలర్స్ కాలాల రాధ సాయిచంద్, సోరుపాక రమాదేవి రమేష్, గుగ్లావత్ శ్రీకాంత్ తిరుమల వాసు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్, గిన్నెల శ్రీకాంత్, మాడవేణి నరేష్, పోతూగంటి శ్రీనివాస్, నేమురి విజేయ్,సాడిగే మహేష్, రాదారపు సత్యనారాయణ మ్యాకల గణేష్, ఇర్నాల స్వామి, మామిడి మలేష్, బాల్క ప్రేమ్ కుమార్, జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు నాయకులు తుక్కారం గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు పంచారి విజేయ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి రాజు, మండల ఉంద్ర విజేయ్ బోలిశెట్టి రాజేందర్ మండల కార్యవర్గం, పట్టణ బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## పోషణ పక్వాడ లో అంగన్వాడీ ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే నిర్వహణ పై అవగాహన

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



ఐసిడిఎస్ జగిత్యాల ప్రాజెక్టు భీమారం సెక్టార్ లోని వల్లంపెల్లి రెండవ అంగన్వాడీ కేంద్ర పరిధిలో 8వ పోషణ్ పక్వాడలో అంగన్వాడి ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు.వి హెచ్ ఎస్ ఎన్ డి లో పిల్లలు బరువులు ఎత్తులు చూసి లోప పోషణ, అతి తీవ్ర లోప పోషణ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సట్ట భూమేష్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మినర్సయ్య ,వార్డు మెంబెర్స్, అంగన్వాడీ టీచర్ గంగాజమున, ఐకేపీ ,తల్లులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# జనగణన కార్యక్రమం జాగ్రత్తగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



జనగణన 2027 కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు ఇండ్ల గణనపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి మండల తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం చేపట్టాలని, జిల్లాలో గుర్తించబడిన ఇండ్ల జాబితా బ్లాక్ వివరాలను అందించడం జరుగుతుందని తెలిపారు. మే 11వ తేదీ నుండి నిర్వహించనున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. రోజురోజుకు ఉష్ణోగ్రత తీవ్రమవుతున్న దృష్ట్యా ఉదయం వేళలో ప్రక్రియ నిర్వహించేలా కార్యచరణ రూపొందించుకోవాలని తెలిపారు. తమ జాబితాలోని ఇండ్ల గణన కొరకు ముందుగా ఆయా ఇండ్ల యజమానులకు సమాచారం అందించినట్లయితే సమయానికి అందుబాటులో ఉంటారని, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమిషనర్ సమన్వయంతో ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు సమయపాలన పాటించాలని, ఇండ్ల గణన కొరకు నియమించబడిన అధికారులు ఎన్నికల విధులు నిర్వహించారని, అనుభవంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు అందిస్తున్న శిక్షణలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే నివృత్తి చేసుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రక్రియ నిర్వహించే సమయంలో తలెత్తే సందేహాల నివృత్తి కొరకు గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణకు హాజరు కాని వారు తరువాత ఏర్పాటు చేసే శిక్షణ కార్యక్రమానికి హాజరై ఇండ్ల గణన ప్రక్రియపై అవగాహన పొందాలని తెలిపారు. భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, ఎన్నికల నిర్వహణ జనగణన పై ఆధారపడి ఉంటుందని, ఈ నేపథ్యంలో ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అంతకుముందు మండలంలోని కిష్టంపేటలో గల డిగ్రీ కళాశాల లో కొనసాగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చెన్నూర్ పట్టణంలో చేపట్టిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణ పనులను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులలో భాగంగా ప్రహరీ గోడ నిర్మాణాన్ని పరిశీలించి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో చేపట్టిన అదనపు గదుల నిర్మాణం, భోజనశాల, వంటశాల లను పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ ఎం పి ఎస్ ఓ ప్రవీణ్ కుమార్, ఫీల్డ్ ట్రైనర్లు సురేందర్, గోపికృష్ణ, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరిత్వగతిన పూర్తి చేయాలి

**ఎలాంటి నిర్మాణ పనులైన మధ్యలో ఆగవద్దు నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి**

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



జగిత్యాల జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారుజిల్లాలో పంచాయతీ రాజ్ మరియు ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) కింద చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై పంచాయితీ రాజ్ ఈఈ లు, ఎంపిడివో లతో బుధవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, కిచెన్ షెడ్లు, పాఠశాల టాయిలెట్స్, వివో బిల్డింగ్‌ల నిర్మాణ పనుల స్థితిగతులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి పనికి సంబంధించి మంజూరైన నిధులు, ఖర్చు వివరాలు, పనుల పురోగతి శాతం వంటి అంశాలను అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు.పనుల అమలులో ఎక్కడైనా ఆలస్యం జరుగుతున్నట్లయితే వెంటనే గుర్తించి వేగవంతం చేయాలని సూచించారు. నిర్దిష్ట కాలవ్యవధిలో పనులను పూర్తి చేయడం సంబంధిత అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు.నిర్మాణ పనుల్లో నాణ్యతకు ఎలాంటి రాజీ పడకూడదని, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పనుల ప్రదేశాల్లో తరచూ తనిఖీలు నిర్వహిస్తూ నాణ్యతను పర్యవేక్షి ంచాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో పిల్లలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. కిచెన్ షెడ్లు, టాయిలెట్స్ వంటి సదుపాయాలు సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఉపాధి హామీ పథకం ద్వారా స్థానిక కార్మికులకు ఉపాధి కల్పనతో పాటు గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో పనులు చేపట్టాలని చెప్పారు .పెండింగ్‌లో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని, కొత్తగా మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నగ్రామ స్థాయిలో ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రతి పని ప్రణాళికాబద్ధంగా అమలు కావాలని, స్థానిక అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్, డి ఆర్ డి ఓ రఘువరన్, పంచాయతీ రాజ్ ఈ ఈ లు, ఎంపిడివోలు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మే 5 న ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల, పెన్షనర్ల నిరాహార దీక్ష

**ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి నిరసనగా మే 5వ తేదీన అన్ని జిల్లా కేంద్రాలలో నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్ ప్రకటించారు.బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్టేట్ టీచర్స్ యూనియన్ ద్వితీయ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 51 శాతం ఫిట్మెంట్‌తో కూడిన పి.ఆర్.సి ప్రకటిస్తామని,పెండింగ్ డి.ఏలను విడుదల చేస్తామని,హెల్త్ కార్డులు మంజూరు చేయడంతో పాటు సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు.అయితే ప్రభుత్వం ఏర్పాటై రెండున్నర ఏళ్ళ గడుస్తున్నా,ఈ హామీల అమలులో ఎటువంటి పురోగతి లేకపోవడం పట్ల ఉద్యోగ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోందని మచ్చ శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో దశలవారీ పోరాటానికి పిలుపునిచ్చామని, ఇందులో భాగంగా మే 5న నిర్వహించే నిరాహార దీక్షల్లో ఉపాధ్యాయులు,పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తక్షణమే 51 శాతం ఫిట్మెంట్‌తో పి.ఆర్.సి అమలు చేయాలని,సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెండిం గ్ బకా యిలను వెంటనే విడుదల చేయాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానిం చింది. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బైరం హరి కిరణ్,పాలెపు శివరామకృష్ణ,జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్,నాయకులు బండి శ్రీనివాస్, నంద్యానాయక్,గుండెల నరేష్ తిరు పతి చారి,మురళి,కృష్ణ,జమీరోద్దీన్ నరేందర్, రాజ్ కిరణ్,గంగాధర్,విష్ణు పాల్గొన్నారు.

# మద్యపానానికి దూరంగా ఉండడం అభినందనీయం

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి , ఏప్రిల్ 22, ప్రభాతవార్త




:జిల్లాలోని కెరమెరి మండలం సావర్ కేడ గ్రామ ప్రజలు మద్యపానానికి దూరంగా ఉండడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం కెరమెరి మండలం సావర్ కేడ గ్రామంలోని ప్రధానమంత్రి శ్రీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సావర్ కేడ గ్రామ ప్రజలు మద్యపానానికి దూరంగా ఉండడం అభినందనీయమని, ఇది ఐఎస్ఓ సర్టిఫికెట్ పొందడానికి అర్హత ఉన్న గ్రామంగా అభివర్ణించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయడం ద్వారా విద్యార్థులను సామర్థ్యాలు పెంపొందించడం అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడంలో భాగంగా పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు లక్ష్యాన్ని ఎంచుకొని ఏకాగ్రతతో పనిచేస్తే సావరఖేడ స్ఫూర్తితో మరిన్ని పాఠశాలలు తయారవుతాయని తెలిపారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు శాఖల వారీగా లక్ష్యాలు నిర్దేశించుకోవాలి:

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 22, ప్రభాతవార్త:



మన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు గాను ఇప్పటి నుంచే సంబంధిత శాఖల అధికారులందరూ తగు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రాబోవు రోజుల్లో వనమహోత్సవం కార్యక్రమం కింద మొక్కలు నాటేందుకు ముందస్తు ప్రణాళికలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీ, పంచాయతీ, గ్రామీణ అభివృద్ధి, ఎక్సైజ్, మున్సిపల్, తదితర శాఖల ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో నాటే మొక్కలకు సంబంధించి ప్రణాళికలు ఇప్పటినుంచి సిద్ధం చేసుకోవాలన్నారు. గతంలో ఆయా శాఖల ఆధ్వర్యంలో నాటిన మొక్కల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి శాఖ ఆధ్వర్యంలో వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటాలన్నారు. మొక్కల పెంపకానికి సంబంధించి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, డీఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారి ఎం.ఏ. రజాక్, డిఈఓ భోజన్న, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశానికి నోటిఫికేషన్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ గిరిజన మినీ గురుకుల పాఠశాలల్లో (బాలికలు) 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల నోటిఫికేషన్ విడుదలైంది. జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఒడ్డె లింగాపూర్ , మల్లాపూర్ మినీ గురుకులాల్లో ఒకటవ తరగతి ఆంగ్ల మాధ్యమం తో పాటు 2, 3, 4, 5 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు వరంగల్, కరీంనగర్ రీజియన్ల ప్రాంతీయ సమన్వయ అధికారి డి.ఎస్. వెంకన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒడ్డే లింగాపూర్ మినీ గురుకులంలో 1వ తరగతిలో 30, 5వ తరగతిలో 10 సీట్లు ఖాళీగా ఉండగా,మల్లాపూర్ మినీ గురుకులంలో 1వ తరగతిలో 30, 2వ తరగతిలో 30, 3వ తరగతిలో 12, 4వ తరగతిలో 8,5వ తరగతిలో 10 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఒకటవ తరగతిలో చేరే బాలికలకు ఆరు ఏళ్ల వయస్సు నిండి ఉండాలని ఆయన స్పష్టం చేశారు.స్థానిక మండల పరిధిలోని విద్యార్థులకు ప్రవేశాల్లో తొలి ప్రాధాన్యత కల్పిస్తామని,లాటరీ విధానం ద్వారా అర్హులను ఎంపిక చేస్తామని వెల్లడించారు.ఆసక్తి గలవారు 2026 మే 5, నాటికి దరఖాస్తులు అందజేయాలని సూచించారు.పూర్తి వివరాల కోసం సంబంధిత మినీ గురుకులాల ప్రధానోపాధ్యాయులను నేరుగా సంప్రదించాలని కోరారు.

# మెట్‌పల్లిలో మల్లికార్జున్ ఖర్గే దిష్టిబొమ్మ దహనం

## ప్రధాని మోడీకి ఖర్కే క్షమాపణ చెప్పాలి

### బిజెపి పట్టణ అధ్యక్షుడు రమేష్



**మెట్‌పల్లి, డివిజన్, ప్రభాతవార్త:** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ మెట్‌పల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఖర్గే దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఖర్గే ప్రధాని మోదీని"రాజకీయ ఉగ్రవాది"గా వ్యాఖ్యానించారని పేర్కొంటూ బీజేపీ నాయకులు తీవ్రంగా స్పందించారు. ప్రధానిని ఉగ్రవాదితో పోల్చడం తీవ్రంగా అభ్యంతరకరమని, దేశ ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసే చర్యగా వారు అభివర్ణించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు బోడ్ల రమేష్ మాట్లాడుతూ, ఖర్గే వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి హానికరమని, వెంటనే ఖర్గే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్లు బో ఆనంద్, నాయకులు ధోనికెల నవీన్, బోడ్ల నగేష్, అరిసె మురళి, పుడకారం కిషోర్, కోయాల్కర్ లింగేశ్వర్, బోడ్ల నరేష్, మిట్టపల్లి కృష్ణమూర్తి, జూంగుల అనిల్, మద్దేల లావణ్య, పుల్ల సౌజన్య, లోలపు అనిల్, నూనె క్రాంతి, కాలాలి రాజారెడ్డి, తొకల సత్యనారాయణ, బోగ ధత్తు, సుంకే అశోక్, మాదస్తూ శ్రీనివాస్, బోడ్ల రాహుల్, గుంటుక హన్మాండ్లు, సోమిడి లావణ్య, తప్పేట రజిని, శేఖర్ పాల్గొన్నారు.

# మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్‌పై నిరాదారమైన ఆరోపణలు

## వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్



**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:** మెట్‌పల్లి పట్టణంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ ఆధ్వర్యంలో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల కోఆప్షన్ ఎన్నికల ప్రత్యేక సమావేశ ఎజెండాపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేశారు. కొంతమంది వ్యక్తిగత, రాజకీయ కక్షలతోనే ఈ ఆరోపణలు చేస్తున్నారని పేర్కొంటూ, వాటిని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ మున్సిపల్ యాక్ట్ 2019 ప్రకారం, చాప్టర్-2, సెక్షన్ 23 (1)(బి) ఆధారంగా మున్సిపల్ సమావేశ ఎజెండా తయారు చేసే పూర్తి అధికారాలు చైర్‌పర్సన్‌కు ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా, తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌లోనూ (కాలమ్ నెంబర్-4) సమావేశాల నిర్వహణకు సంబంధించిన అధికారాలు చైర్‌పర్సన్‌కే ఉన్నట్లు స్పష్టంగా పేర్కొన్నట్లు వివరించారు. సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న ఆరోపణలు కూడా పూర్తిగా అసత్యమని తెలిపారు. పట్టణ అభివృద్ధి దిశగా పార్టీలు అతీతంగా అన్ని కౌన్సిలర్లతో కలిసి చర్చలు జరుపుతూ ముందుకు సాగుతున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో చైర్‌పర్సన్‌పై ఆరోపణలు చేయడం సమంజసం కాదని అన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తున్నారని, నిజానిజాలు తెలుసుకుంటున్నారని పేర్కొన్నారు. కోఆప్షన్ ఎన్నికలు వాయిదా పడతాయని వస్తున్న ఆరోపణలు తప్పని, చట్టప్రకారమే యథావిధిగా ఎన్నికలు నిర్వహించబడతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బత్తుల నరేష్, పందిరి రమేష్, రెబస్ మహేష్, గుడికందుల అజయ్, మాసుల ప్రవీణ్, నునుకొండ నరేష్, ముఖిమ్ తదితరులు పాల్గొన్నారు.

# దాన్యం అమ్మకానికి రైతుల నిరీక్షణ..

### ప్రారంభం కాని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు.

### అకాల వర్షాలతో భయందోళనలో రైతులు.





**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** రభీ సీజన్ కు సంబందించిన వరి పంట కోతలు కోసి,కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు పోసినా.. ప్రభుత్వ వరి దాన్యం కొనుగోలు కేంద్రాలు(ప్యాక్స్, ఐకెపి) ప్రారంభం కాకపోవడంతో రైతులు ధాన్యం అమ్మకం కోసం నిరీక్షిస్తున్నారు.వివరాల్లోకి వెళితే మెటుపల్లి డివిజన్ పరిధిలోని మెటుపల్లి,మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల పరిధిలోని ఆయా గ్రామాల్లో రైతులు వరిపంట కోతలు గత 20రోజుల క్రితమే ప్రారంభించి,ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించారు.దీంతో ఇప్పటికే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పోయడానికి స్థలం లేకుండా పోయిందని, ఓవైపు అకాల వర్షాలు భయానికి గురి చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మెటుపల్లి,ఇబ్రహీంపట్నం,మల్లాపూర్ మండలాల పరిధిలో 20వేలు,13వేలు,19.5వేల ఎకరాల్లో వరి పంట వేయగా.. సుమారు మొత్తం 16వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉంది.ప్రస్తుతం ఆయా మండలాల పరిధిలో వరి కోతలు సుమారు 70శాతం పూర్తయి,మళ్ళీ పంటలు వేయడానికి సిద్ధంగా ఉన్నా..దాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని,ఇకనైనా సంబంధిత అదికారులు వెంటనే రైతుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని,వెంటనే ప్యాక్స్,ఐకెపి ల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరుతున్నారు.

# కాంగ్రెస్ వ్యాఖ్యలు నిరసిస్తూ బిజెపి నాయకులు నిరసన

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** దేశానికి సేవ చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై టెర్రరిస్ట్ అనే పదజాలంతో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే మాటలను నిరసిస్తూ బిజెపి నాయకులు బుధవారం సాయంత్రం గంభీరావుపేట మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో కార్గే దిష్టిబొమ్మ దహనం చేసే క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీని అవమానించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమే కానీ, వ్యక్తిగతంగా దూషించడం, అగౌరవపరచడం సరికాదన్నారు. కార్గే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తక్షణం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, నాయకులు రాజు, రవీందర్, శ్రీనివాస్, దేవేందర్ యాదవ్, మల్లేష్ గౌడ్, ఎల్లం, నరేష్, దేవరాజు లతోపాటు తదితర నాయకులు పాల్గొన్నారు.






# జాగృతి పోస్టర్ ఆవిష్కరణ

మెట్ పల్లి,ప్రభాతవార్త:



ఈనెల 25న తెలంగాణ జాగృతి నూతన రాజకీయ శక్తిగా ఆవిర్భావం చెందనున్న నేపథ్యంలో, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు పట్టణంలోని అంబేద్కర్ పార్కులో పార్టీ ఆవిర్భావ పోస్టర్ బుధవారం జాగృతి నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా జాగృతి నాయకులు మాట్లాడుతూ.. హైదరాబాద్ మేడ్చల్ లో నిర్వహించే ఆవిర్భావ సభకు సబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగిందని,తెలంగాణ అమరుల ఆశయాలు, ఉద్యమకారుల ఆత్మగౌరవం,సామాజిక తెలంగాణే లక్ష్యంగా కొత్త రాజకీయ శక్తిగా వస్తున్న కవితక్క పార్టీకి నియోజకవర్గంలోని ప్రజలు యువకులు, మహిళలు, మేధావులు, కళాకారులు, కవులు అందరూ కలిసి పెద్ద ఎత్తున తరలి వచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేడిచెల్మెల నాని,జగ్గాసాగర్ సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్, పోతారపు రమేష్, సుజాత, కొండ యుగంధర్, కొలిచెల్మెల లత,ప్రీతి, ఏశాల రమేష్,మున్నా,వికాస్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ ఉద్యోగుల సమ్మెకు మద్దతిస్తాము

### కొమ్మేటరాజు



**ముస్తాబాద్ ప్రభాత వార్త:** ఆర్టీసీ ఉద్యోగుల సమ్మెకు మద్దతు ఇస్తామని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు కోమ్మేట రాజు అన్నారు.మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు మద్దతుగా ప్రభుత్వం వెంటనే వేతనాలను పెంచి, ఉద్యోగులను సమ్మె విరమింపజేయాలని అన్నారు.లేని యెడల రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని అన్నారు. .

# ఖర్గే వ్యాఖ్యలపై భాజపా నిరసన



**ముస్తాబాద్ ప్రభాత వార్త:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే ప్రధాని మోడిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మండల భాజపా నాయకులు మండల కేంద్రము లో బుధవారం పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లరాపు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ తమిళనాడు ఎన్నికల సందర్భంగా మోడీని ఉద్దేశించి అనుచిత పదజాలం ఉపయోగించారనీ అన్నారు.దేశ ప్రజల మద్దతుతో మూడవ సారి ప్రధానిగా ఎన్నికైన నాయకుడిని విమర్శించడం సరికాదని అన్నారు. ఖర్గే వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోనీ, క్షమాపణ చెప్పాలని,లేని యెడల దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమములో మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి, చిటినేని శ్రీనివాస్ రావు,చికోటీ మహేష్,దీటీ సత్తయ్య,పున్నం అనిల్,ఒరుగంటి సత్యం,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలకు ఉచిత విద్యుత్ కాంతులు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: పిల్లల భవిష్యత్తుకు వెలుగులు నింపే అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడంలో ఎన్పీడీసీఎల్ కీలక పాత్ర పోషిస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్ ఇ వేణు మాధవ్ తెలిపారు. ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో బుధవారం అంగన్వాడి కేంద్రాలకు ఉచిత విద్యుత్ సేవలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఈ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల సర్కిల్ పరిధిలో అంగన్వాడీ కేంద్రాలు 1427 ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అంగన్వాడి కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం లేని కేంద్రాలను సర్వే చేపట్టి విద్యుత్ కనెక్షన్లు జె జి యు ఏ పథకం కింద ఉచితంగా అందిస్తామని పేర్కొన్నారు . అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించే పనుల దిశగా మీటర్ బాక్స్ , సర్వీస్ వైర్ , ఎంసీబీ , స్విచ్ బోర్డు , ఎర్తింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు . పూర్తిగా ఉచితమని అందజేస్తున్నామన్నారు . విద్యుత్ వెలుగులతో అంగన్వాడి కేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్లు, తాగునీటి మోటార్లు తదితర పరికరాలు సక్రమంగా పనిచేయడంతో పిల్లలు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించగలుగుతున్నారని ఎస్ఈ వేణు మాధవ్ తెలిపారు

## ఆర్టిసి సమ్మె కి కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలి

బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు సుంకపాక మనోజ్ ఆర్టీసీ సమ్మెకు కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సుంకపాటి మనోజ్ డిమాండ్ చేశారు . జిల్లా తెలంగాణ భవన్ లో బుధవారం నిర్వహించిన సమావేశంలో మనోజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ నిలబెట్టక పోవడం తోనే ఆర్టిసి కార్మిక సంఘాలు సమ్మె కి దిగారు అన్నారు . ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చి దాదాపు రెండున్నర సవంత్స రాలు అయినా కూడ ప్రభుత్వం లో చలనం లేకపోవడం హామీలు అమలు కావాలని కార్మికులు సమ్మెలో దిగారని తెలిపారు. సమ్మె వల్ల నష్టపోయేది మధ్య తరగతి ప్రజలే అన్నారు. సమ్మె వలన ప్రైవేట్ వాహన యాజమాన్యం ఇష్టం వచ్చిన విధంగా డబ్బులు వసూల్ చేస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి హామీ ఇచ్చిన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు రాజు, సికిందర్ , వేణు , విష్ణు తదితరులు పాల్గొన్నార్డు

## డిపోకు పరిమితమైన ఆర్టీసీ బస్సులు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మె సందర్భంగా డిపోలకే ఆర్టీసీ బస్సు లు పరిమితమయ్యాయి. బుధవారం మొదటి రోజు సమ్మెకు ప్రభుత్వ బస్సు లు డిపోక పరిమితమై కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. పోలీస్ బందోబస్తు మధ్య ప్రైవేట్ ఆర్టీసీ బస్సు లు రోడ్డుపైన నడిచాయి. బ్యాటరీ బస్సు లు హెయిర్ విత్ సర్వీసులతో ప్రయాణ సేవలను ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకున్నారు

## అనర్హులను తొలగించి అర్హులకు న్యాయం చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని బీసీ కాలనీలో పంపిణీ చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లో జరిగిన పంపిణీలో అనర్హులను తొలగించి అర్హులకు న్యాయం చేయాలని మాజీ సర్పంచ్ కటకం శ్రీధర్ డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో జరుగుతున్న విజిలెన్స్ అధికారుల విచారణలో భాగంగా బుధవారము సాయంత్రము మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. బీసీ కాలనీలో 206 బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అర్హులకు అన్యాయం జరిగిందని విజిలెన్స్ అధికారులు తనను విచారించినట్లు తెలిపారు. ఇండ్ల పంపిణీ సమయంలో తాను సర్పంచ్ గా ఉండడంతోనే అధికారులు తనను విచారణకు పిలిచినట్లు వివరించారు. అనర్హులకు ఇల్లు కేటాయింపు విషయం తనకు తెలియదని అప్పటి రెవెన్యూ యంత్రాంగమే చూసుకుందని వెల్లడించారు.డబుల్ ఇండ్ల పంపిణీ పై విజిలెన్స్ అధికారులు జరుపుతున్న సమగ్ర విచారణకు తన వంతు పూర్తి సహకారము అందించి అర్హులకు న్యాయం జరిగే వరకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు

## ధాత్రి డే సందర్భంగా సైకిల్ ర్యాలీ

ముస్తాబాద్ ప్రభాత వార్త:

బుధవారం ధాత్రి డే సందర్భంగా అవునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోవిద్యార్థులతో సైకిల్ ర్యాలీ నిర్వహించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూడం మనోహర్,గ్రామ సర్పంచ్ నక్కదాసరి రవి,ఉప సర్పంచ్ నక్కల రాజు,మరియు పాలక వర్గం,ఉపాధ్యాయిని,ఉపాద్యాయులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సెస్ ను విలీనం చేయడాన్ని స్వాగతిస్తూ తీర్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



సెస్ ను ఎన్పీడిసిఎల్ లో విలీనం చేయడాన్ని స్వాగతిస్తూ జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్ వేణు మాధవ్ కి మండలములోని నర్స క్కపేట గ్రామ పంచాయతీ బుధవారం తీర్మాణం అందించింది.భారతీయ కిసాన్ సంఘ్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అద్యక్షులు జోగినిపెల్లి సంపత్,బెంద్రం తిరుపతిరెడ్డిలు మాట్లాడుతూ గతములోవిద్యుత్ సంస్థలో వినియోగదారులు కనెక్షన్ కొరకై దరఖాస్తు చేసుకుంటే కరెంటు స్తంబాలు,వైర్,మెటీరియల్,ట్రాన్స్ ఫార్మర్,ఓ ఎస్ ఆర్ చార్జీలు అంటూ అధిక ఫీజులు వసూలు చేసేవారని,ఎన్పీడీసీఎల్ లో విలీనం వల్ల వినియోగదారులకు ఖర్చులు తగ్గుతాయాని సూచించారు.విలీనం చేయడం శుభ పరిణామమన్నారు

## అంగన్వాడిలో పోషణ పాక్వాడ కార్యక్రమం



ముస్తాబాద్ ప్రభాత వార్త:

అవునూర్ అంగన్ వాడి కేంద్రములో మండల మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి అనుషా ఆధ్వర్యములో బుధవారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అనుష మాట్లాడుతూ చిన్నారుల సమతుల్య జీవనశైలిని పెంపొదించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని,చిన్నారులు మొబైల్ ఫోన్,టీవీ తెరలపై అధిక సమయం కేటాయించాడాన్ని అరికట్టాలని,దీనివల్ల పిల్లల్లో ఆరోగ్యం క్షీ ణిస్తుంది.బోజన సమయములో,నిద్రకు ముందు మొబైల్ వినియోగం నివారించాలని,చిన్నారులకు పుస్తకపఠనం,కథలు,చెప్పడం,ఆటలు ఆడించడం లాంటివి తల్లితండ్రులు దినసరి చేయించాలనీ.కుటుంబం తో ఎక్కువ సమయం గడిపేల దృష్టి సారించాలని అన్నారు.ఇటువంటి కార్యక్రమాల పై గ్రామ స్థాయిలో,అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా అన్నారు

## రోడ్లపై చెత్త వేయరాదు మున్సిపల్ చైర్ పర్సన్ జిండం కళ

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త



: మురికి కాలువలు రోడ్లపై చెత్త వేయరాదని మున్సి పల్ చైర్ పర్సన్ జిండం కళ అన్నారు .ఈ సందర్భంగా జిండం కళ మాట్లాడుతూ వార్డు లో పారిశుధ్య నిర్వహణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని వార్డ్ కౌన్సి లర్ బుర్ర మల్లికార్జున్ కోరగా బుధవారం మున్సి పల్ అధికారులతో కలిసి పారిశుధ్య నిర్వహణ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు . ప్రజలందరూ ఇండ్లలోని చెత్తను, వ్యాపార నిర్వాహకులు చెత్తను తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మున్సి పల్ సిబ్బందికి అందించాలని తెలిపారు . హానికరమైన చెత్తలుగా వేరుచేసి మున్సి పల్ చెత్త సేకరణ వాహనాలకు అందించాలని అదేవిధంగా మురికినీటి కాలువలో రోడ్లపై బహిరంగ ప్రదేశాల్లో చెత్త ను వేయరాదని సూచించారు. ఇంటి పరిసరాలలో ఎక్కడ కూడ అనవసరపు నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని వాటర్ ట్యాంకులలో కూలర్లలో ఎప్పటికప్పుడు నీటిని మారుస్తూ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు . ఎండాకాలం దృష్ట్యా నీటిని అనవసరంగా వృధా చేయకుండా అవసరం మేరకు పొదుపుగా వాడుకోవాలని నీటి సమస్యలు ఏర్పడకుండా చేసుకోవాలని ప్రజలకు సూచించారు .ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ ఎండి ఖాదిర్ ఫాషా , మాజీ కౌన్సి లర్ సభ్యులు బుర్ర లక్ష్మి మ్మ ఏడి ఈ వాణి , ఏ ఈ నరసింహస్వామి , శానిటేషన్ అధికారులు సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త



## సర్పంచులకు నిధుల వినియోగంపై అవగాహన సదస్సు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై సర్పంచులకు, కార్యదర్శులకు ఎంపిడిఓ లచ్చాలు ఆధ్వర్యములో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం పై,టైడ్ గ్రాంట్లు,అన్ టైడ్ గ్రాంట్ల పై సర్పంచులకు డిపిఎం స్వామి క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమములో ఎంపిడిఓ లచ్చులు,డిపిఎం స్వామి, ఎంపిఓ వాజీద్,ఆయా గ్రామాల సర్పంచులు,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రభుత్వ మద్దతు ధరను పొందాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



రైతులు పండించిన వరి ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొంది లబ్ధి పొందాలని స్థానిక తహసీల్దార్ సురేష్,మార్కెట్ కమిటీ ఛైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. మండలములోఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 21 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు మంగళవారం ప్రారంభించారు.రైతులు తమ దాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు.దళారులచేతిలో మోసపోకూడదని సూచించారు.నిర్వాహకులు కేంద్రాలలో చలువ పందిళ్ళు త్రాగు నీరు,వసతి కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం సి వైస్ ఛైర్మన్ ప్రసాద్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు,డైరెక్టర్లు,ఏపీ యమ్ కుమారస్వామి,మండల సమాఖ్య అధ్యక్షురాలు కట్ట సౌమ్య,ఏ ఈ ఓ లు,సి సి లు,హమాలీ లు, రైతులు పాల్గొన్నారు

## హమాలీ కార్మికులకు తువ్వాలలు పంపిణి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలోవడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద పని చేసే హమాలీ కార్మికులకు బీజేపీ నాయకులు మంగళవారం తువ్వాలలు అందించారు.ఎండ తీవ్రత నుండి కాపాడుకోవడానికి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కరికె నవీన్ కుమార్,మండల కార్యవర్గ సభ్యులు పయ్యావుల బాలయ్య అందించారు.ఎండ వేడిమి నుండి రక్షి ంచుకోవడానికి ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వెల్జీపూర్ లో పోషన్ పక్వాడా

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఐసిడిఎస్ సీడీపీఓ ఉమారాణి ఆదేశాల మేరకు మండలములోని వెల్జీపూర్ అంగన్వాడి కేంద్రములో మంగళవారం పోషన్ పక్వాడా కార్యక్రమం జరిగింది.సర్పంచ్ నవీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సూపర్ వైజర్ వీణ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు,బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందించాలని సూచించారు.తల్లిపాల అవసరం,పూర్వ ప్రాథమిక విద్య నైపుణ్యాలుగురించి విస్తృతంగా అవగాహన కల్పించారు.ప్రత్యేకంగా ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలోవార్డు సభ్యులు శ్రీ బొజ్జ శ్రీనివాస్,అంగన్వాడీ టీచర్లు లక్ష్మి మ్మ,మంజుల,గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు

# క్రమశిక్షణ, కఠిన శ్రమ తోనే లక్ష్యాన్ని సాధించగలుగుతాం

## ఆర్మీ, పోలీస్ కానిస్టేబుల్ శిక్షార్తులకు స్టడీ మెటీరియల్ పంపిణి

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

క్రమశిక్షణతో కూడిన కఠిన పరిశ్రమ ద్వారా అనుకున్న లక్ష్యాన్ని సాధించగలుగుతామని ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా గ్రామీణ యువత కోసం ఆర్మీ,అగ్ని వీర్, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం కోసం నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ కేంద్రంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సేవా భారతి ఆధ్వర్యంలో రాష్ట్రంలో నాలుగు ప్రాంతాల్లో అగ్నివీర్ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం కోసం గ్రామీణ ప్రాంత యువతకు ఉచితంగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో



భాగంగా గత నెల రోజులుగా జగిత్యాల వాల్మీకి ఆవాసంలో 21 మంది ఎంపిక చేసిన యువకులకు శారీరక శిక్షణతో పాటు పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు వివిధ అంశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో తరగతులను నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు సేవభారతి నుండి స్టడీ మెటీరియల్ ను ఉచితంగా విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు లక్ష్యసాధన కోసం క్రమశిక్షణతో కఠిన పరిశ్రమ చేయాలని సూచించారు. ఎంతో ఖర్చుతో కూడిన శిక్షణను వసతి, భోజనంతో పాటు దుస్తులు, షూస్, స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. దేశభక్తి జాతీయ భావాలను పెంపొందించుకొని దేశ రక్షణ కోసం యూనిఫామ్ సర్వీస్ లో చేరాలనే లక్ష్యంతో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంత యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి జిల్లా అధ్యక్షులు ఎస్ వి సుబ్రహ్మణ్యం,ఆవాస కమిటీ సభ్యులు బెజ్జంకి సంపూర్ణ చారి, సేవా భారతి నిర్వాహకులు బొమ్మెర సత్యనారాయణ, శిక్షకులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## చివరి గింజ వరకూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కొడిమ్యాల, పలు గ్రామాల్లో బుధవారం రోజున ఐకేపీ, ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాలను వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులతో మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. రైతులు తీసుకొచ్చే ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఏమైన ఇబ్బందులు ఎదురైనా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్, సర్పంచ్ ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు, సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, మండల అధ్యక్షుడు కడారి మల్లేశం, సర్పంచ్ లు మహేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేష్, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ రాజనర్సింగరావు, కెడిసిసి మాజీ డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, వ్యవసాయ అధికారి జ్యోతి, ఏపీఎం మల్లేశం, ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య, గోల్కొండ రాజు, గాజుల అజయ్, అజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని చెప్యాల గ్రామ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సుధారాణి మాట్లాడుతూ 6 సంవత్సరాల లోపు పిల్లల మెదడు అభివృద్ధిలో అంగన్వాడీల పాత్ర ఎంతో ముఖ్యమని వివరించారు. ప్రైవేట్ పాఠశాలలపై ఆధారపడకుండా అంగన్వాడీ ముద్దు అనే భావనతో చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు.



అంగన్వాడీల్లో ఆటలతో కూడిన పాఠాలు, పోషకాహారం, ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయని, ప్రభుత్వం కల్పిస్తున్న సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. జంక్ ఫుడ్ వల్ల పిల్లల ఆరోగ్యంపై కలిగే దుష్ప్రభావాల గురించి తల్లులకు అవగాహన కల్పించారు. అలాగే చిన్నారులను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని సూచిస్తూ, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీలత, ఉప సర్పంచ్ సాయికుమార్, వార్డ్ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

# అడవి లో 'దున్న'కాండ (దహనం)

**మండలం లో మిస్టరీ గా మరిన అరుదైన అడవి దున్నల మరణం**

**హత్యలా? ప్రమాదాలా?**

**అడవి దున్నల మరణంపై వీడని మిస్టరీ**

**ఖాకీల కళ్లుగప్పి వేటగాళ్ల వీరవిహారమే కారణమా..?**

**గతంలో కరెంట్ షాక్‌లు జరిగిన సంఘటనలు..**

**వరుస ప్రమాదాలు జరుగుతున్నా మారని తీరు..**

**అటవీ శాఖ ఇకనైనా మేల్కొనేనా?**

**సరిహద్దు పంచాయతీల్లో వన్యప్రాణుల ప్రాణాలు గాలిలో..**

**బాధ్యత ఎవరిది?**

బీర్ పూర్ ప్రభాత వార్త.

ప్రకృతి ప్రసాదించిన అరుదైన సంపద అడవి జంతువుల రక్షణలో అటవీ శాఖ ఘోరంగా విఫలమవుతోంది. జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం రంగసాగర్ గ్రామ శివారులో అరుదైన అడవి దున్నలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. ఈ ఘటనపై అటవీ శాఖ అధికారులు అవలంబిస్తున్న గోప్యత, వారి పనితీరుపై అనేక అనుమానాలకు తావిస్తోంది.

**ఏం జరిగింది?..**

ధర్మపురి రేంజ్ పరిధిలోని 641వ కంపార్ట్మెంట్‌లో రెండు అడవి దున్నలు ప్రాణాలు కోల్పోయాయి. స్థానికుల కథనం ప్రకారం.. ఈ మరణాలు సహజమైనవి కావు అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకే చోట రెండు అడవిదున్నలు మరణించడం పలు అనుమానాలకు తావిస్తోంది. అక్కడ మరణించిన దున్నాలలో ఒక అడవి దున్న శరీరాన్ని కాల్చి వేయగా, మరొక అడవి దున్నను కాల్చి ఆధారాలు రూపుమాపడానికి దుండగులు కట్టెలు పేర్చి సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. బుధవారం రోజున అటవీ శాఖ అధికారులు రంగసాగర్, మేడారం గ్రామ శివారుల్లో భారీ ఎత్తున తనిఖీలు నిర్వహించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

**మిస్టరీగా మారిన మరణాలు: సహజ మరణాల,వేటగాళ్లా? కరెంట్ షాక్ ల.?**

బీర్ పూర్ మండలంలో గత కొంతకాలంగా వరుసగా విద్యుత్ ఘాతాల వల్ల సంఘటనలు జరుగుతున్న, కొన్నిచోట్ల వేటగాళ్ల కరెంట్ షాక్ తో అడవి జంతువుల హతమార్చుతున్న అధికారులు మేల్కొనకపోవడం గమనార్హం.

**వేటగాళ్ల దందా..**

మామూళ్ల మత్తులో ఉన్న అధికారులు వేటగాళ్లకు పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో మండలంలో జరిగిన సంఘటన చూస్తే విషయం అర్థమవుతుంది అని స్థానికులు తెలుపుతున్నారు.



**కరెంట్ షాకులు..**

పొలాల చుట్టూ అమరుస్తున్న అక్రమ విద్యుత్ తీగలు ఈ మూగజీవాల ప్రాణాలు తీస్తున్నాయా?వ్యాధుల ప్రభావమా.?లేక ఏదైనా అంటువ్యాధుల వల్ల చనిపోయాయా? అనే కోణంలో ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

**అటవీ శాఖ అధికారుల 'నిమ్మకు నీరెత్తినట్లు' తీరు**

సంఘటన జరిగిన తర్వాత సారంగాపూర్, రాయికల్, బీర్పూర్ మండలాలకు చెందిన అటవీ అధికారులు హుటాహుటిన చేరుకుని పరిశీలించారు. అయితే, ఈ ఘటన ఏ రేంజ్ పరిధిలోకి వస్తుందనే విషయంలో అధికారుల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. బాధ్యత నుంచి తప్పించుకోవడానికే ఒకరిపై ఒకరు నెట్టుకుంటున్నారని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.“అరుదైన అడవి దున్నలు చనిపోతే కనీసం సమాచారం ఇవ్వకుండా గోప్యంగా ఉంచే ప్రయత్నం చేయడం వెనుక ఆంతర్యం ఏమిటి? మండలంలోని రంగసాగర్ గ్రామ అటవీశాఖ అధికారులని ఈ ఘటనపై సమాచారం తెలుసుకోవడానికి ప్రయత్నించగా నిరక్ష్యంగా ఎక్కడ జరిగిందో తమకు తెలియదని రేచపల్లి పరిధిలో జరిగిందని అసత్య మాటలు చెప్పడం వారి నిరక్ష్యాన్లికి తావిస్తోంది. ఈ సంఘటన గురించి తెలుసుకోవడానికి మరో అటవీశాఖ అధికారి జగిత్యాల రెంజ్ అటవి శాఖ అధికారి ని వివరణ కోరగా ధర్మపురి అటవి రేంజ్ పరిధిలో జరిగినా సంఘటనగా,సంఘటన కు సంబంధించిన పూర్తి వివరాలు తో తెలిపారు. స్థానిక అటవి శాఖ అధికారులు ఈ విషయం పైన సమాధానం ఇవ్వకుండ కాల్ కు జవాబు ఇవ్వకుండా గోప్యంగా ఉంచడానికి ప్రయత్నించడం విడ్డూరం. ఏది ఏమైనా అటవీశాఖ అధికారుల నిరక్ష్యం వల్లే వేటగాళ్లు బరితెగిస్తున్నారు.“ - స్థానికుల ఆవేదన. వ్యక్తం చేస్తున్నారు.

**పోస్టుమార్టం నివేదిక..**

మరణించిన దున్నలకు స్థానిక వెటర్నరీ వైద్యులతో పోస్టుమార్టం నిర్వహించినట్లు సమాచారం. ఈ నివేదిక వస్తేనే అవి ఎలా అనారోగ్యంతో చనిపోయా, ఏదైనా విష ప్రభావం జరిగిందా, లేక కరెంట్ షాక్ వల్లనా అనేది తేలనుంది. ప్రస్తుతం ధర్మపురి రేంజ్ పరిధిలోని 641వ కంపార్ట్మెంట్ పరిధిలో అధికారులు విచారణను ముమ్మరం చేశారు.

**ఇకనైనా మేల్కొంటారా?**

అడవి జంతువుల మరణం కేవలం ప్రకృతి నష్టం మాత్రమే కాదు, అది పర్యావరణ సమతుల్యతకు గొడ్డలిపెట్టు. అధికారులు ఇప్పటికైనా మామూళ్ల మత్తు వదిలి, అటవీ జంతువుల రక్షణకు కఠిన చర్యలు చేపట్టాలని, వేటగాళ్లను కఠినంగా శిక్షించాలని అడవి దున్నల మరణానికి కారణం ఎవరి నిరక్ష్యం అనేది నిర్ధారించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికులు, మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రైతులు ధాన్యాన్నిదళారులకు విక్రయించవద్దు...-

### సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు పొన్నం సునీతఅనిల్‌గౌడ్

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

రైతులు యాసంగి ధాన్యం దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు, మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్‌గౌడ్ అన్నారు. గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం



ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు అందరూ ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన మద్దతు ధరలకు ధాన్యం కొనుగోలు చేస్తామని, సన్నపు వడ్లకు అదనపు బోనస్ అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పర్సన్ ఇంచార్జి శివనాగేందర్‌రెడ్డి, పొరండ్ల పీఏసీఎస్ సీఈవో మదన్ శ్రీనివాస్, అర్జల సత్యనారాయణ రెడ్డి, తొడుపునూరి రాజు, అనగోని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మేడి అంజయ్య, దుర్గం జంపయ్య, కోలకని రాజయ్య, మాచెర్ల ఎల్లయ్య, నాంపల్లి తిరుపతి, కలిపాక మధు, సనగొండ నరసింహ స్వామి, శనగొండ కనకయ్య, నాంపల్లి అంజయ్య, నాంపల్లి శంకరయ్య, తల్లపెల్లి కొమురయ్య, బినపెల్లి బాలయ్య, దరిపెల్లి రవీందర్, నాంపల్లి శ్రీనివాస్, బిన్నపెల్లి సంపత్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఒలివల్ ప్రచురణ అవార్డులలో మెరిసిన కోర జాన్సన్, ఎఎన్‌సి విద్యార్థులు

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

ఒలివల్ ప్రచురణ వారు నిర్వహించిన లూసిడా చేతి రాత పోటీలలో కరీంనగర్ కోర జాన్సన్,ఏ.ఎన్.సి పాటశాల విద్యార్థులు లాస్యశ్రీ




,నిత్యహంసిని,ఋషి రుషిత,శ్రీప్రజ్ఞ,కిరణ్వి సత్విక,నిహాన్,సాన్విక, సిరి చంధన హిరనాక్షి ,అత్యుత్తమ ప్రతిభ కనభరిచి బహుమతులను గెలుచుకు న్నారని పాఠశాల యాజమాన్యం ఒక ప్రకటనలో బుధవారం పేర్కొంది. పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, వరప్రసాద్, రాంరెడ్డి,సింహాచలం హరికృష్ణ,వంగల సంతోషరెడ్డి విద్యార్థులకి శుభకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హరికృష్ణ, సంతోషరెడ్డి పాల్గొని చేతిరాత మంచిగా ఉంటె తలరాత బాగుంటధని విద్యార్థులకి చేతిరాత నైపుణ్యం ఉంటే జీవితంలో ఎధైనా సాదిస్తారాని తెలిపారు.

## పహల్గామ్ అమరులకు నివాళి

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

పహల్గామ్‌లో దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరులకు,శాతవాహన యూనివర్సిటీ విద్యార్థులు యూనివర్సిటీ ప్రధాన గేటు ముందు క్యాండిల్ లైట్ కార్యక్రమాన్ని నిర్వహించి,నివాళులు అర్పించినట్లుఒక ప్రకటనలో బుధవారం పేర్కొన్నారు.కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని అమరుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యతను ప్రదర్శిస్తూ,దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరులను త్యాగాలను గుర్తుచేసుకున్నారు.ఇటువంటి దాడులు మానవత్వానికి విరుద్ధమని ఖండించారు. దేశ సమగ్రత, శాంతి,భద్రతల కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా నిలవాలని పిలుపునిచ్చారు.మతం కన్న మానవత్వమే గొప్పదని పేర్కొన్నారు.కార్యక్రమాన్ని ఎస్.యూ జెఏసి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు.



## మంత్రి పొన్నం ను కలిసిన బీఆర్ఎస్, బీజేపీ సర్పంచ్ లు

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

చిగురుమామిడి మండలంలోని రామంచ, గునుకుల పల్లి గ్రామాల ఇద్దరు సర్పంచులైన ఒంటెల కిషన్ రెడ్డి, గునుకుల మధుసూదన్ రెడ్డి గార్లు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ ను బుధవారం రోజున మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాదులో



మినిస్టర్ క్వార్టర్ లో మంత్రిని కలిసి వీరిరువురు తమ గ్రామాల అభివృద్ధికి వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రభాకర్ సర్పంచులతో మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయ పార్టీలని, ఎన్నికల తర్వాత అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కోసం అందరం ఐక్యంగా పనిచేయాలని సూచించారు. సర్పంచులు సమర్పించిన విజ్ఞాపన పత్రాలు స్వీకరించిన మంత్రి అభివృద్ధికి సంపూర్ణంగా సహకరిస్తానని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ గ్రామాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. అందుకు తాను ఎల్లప్పుడూ సర్పంచులకు అందుబాటులో ఉంటారని చెప్పారు. తమతో ఆత్మీయంగా మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాటలకు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీఆ ర్ఎస్ పార్టీ, బీజేపీ పార్టీలకు చెందిన ఇద్దరు సర్పంచ్ లు అధికార పార్టీ కాకున్నప్పటికి మంత్రి స్పందించిన తీరుకు సంతోష పడ్డారు.

## సింగిల్ విండో అయిదు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

మండలం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చిగురుమామిడి సంఘ పరిధిలో గల అయిదు గ్రామాలైన రేకొండ,బొమ్మనపల్లి,సుందరగిరి, నవాబుపేట,సీతారాంపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ ఇంచార్జి డి వనజ అధ్యక్షతన బుధవారం రోజున ప్రారంభించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి పాల్గొని సుందరగిరి గ్రామం లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం



చేసుకొని ప్రభుత్వ కనీస మద్దతు ధర పొందాలని సూచించారు. ఆయా గ్రామాల్లో సుందరగిరి సర్పంచ్ జంగ శిరీష, బొమ్మనపల్లి సర్పంచ్ కొంకట మోనిక, రేకొండ సర్పంచ్ అల్లెపు సంపత్, నవాబుపేట సర్పంచ్ గూళ్ల రజితరాజు, సీతారాంపూర్ సర్పంచ్ గోగురి లక్షి ్మ, ఎంపీడీఓ టీ విజయ్ కుమార్, వ్యవసాయ అధికారి పున్నం చందర్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు జంగా రమణారెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపసర్పంచ్ లు, రైతులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సింగిల్ విండో సీఈఓ కాటం నర్సయ్య, సంఘ సిబ్బంది లింగయ్య, శ్రీను, కుమార్, పవన్ తదితరులు పాల్గొన్నారు. కనీస మద్దతు ధర క్వింటల్ కు ఏ గ్రేడ్ 2389 కాగా, బీ గ్రేడ్ 2369 గా నిర్ణయించినట్లు సీఈఓ కాటం నర్సయ్య తెలిపారు. కొనుగోలు ప్రక్రియ అనంతరం భూమి పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ ప్రతులను రైతులు సకాలంలో అందజేయాలన్నారు.




## ఆర్టీసీ సమ్మె ప్రజల ఇబ్బందులు న్యాయమేనా?

### - ఒక ప్రయాణికుడి ప్రశ్న

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మె కారణంగా సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సులు నిలిచిపోవడంతో ఉద్యోగాలు, కూలీలు,విద్య, వైద్య అవసరాల కోసం వెళ్లే ప్రయాణికులు కష్టాలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఒక సాధారణ ప్రయాణికుడు అడుగుతున్న ప్రశ్న –"ప్రజలు ఇబ్బంది పడడం న్యాయమేనా?"తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో"మహాలక్షి ్మ పథకం" కింద మహిళలకు



ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రకటించింది. అదే సమయంలో ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని హామీ ఇచ్చింది. అయితే కార్మికులు సమ్మెకు దిగే 40 రోజుల ముందే తమ డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినా, వారికి నమ్మకం కలిగించే చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు దారితీస్తోంది.ప్రభుత్వం ఒకవైపు ప్రజలకు ఉచిత ప్రయాణ సౌకర్యాలు అందిస్తామని చెబుతుండగా, మరోవైపు ఆ సేవలను అందించే ఆర్టీసీ సిబ్బంది సమస్యలు పరిష్కారం కాని స్థితిలో ఉండడం విచారకరం. సిబ్బంది లేకుండా ప్రైవేట్ బస్సులను నడపడం, కొన్ని చోట్ల కండక్టర్లు లేకుండా ప్రయాణం నిర్వహించడం భద్రతాపరంగా ఆందోళన కలిగిస్తోంది.ఇటీవల కరీంనగర్‌లో జరిగిన ప్రమాదం ప్రయాణికుల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. సరైన సిబ్బంది లేకుండా బస్సులు నడపడం వల్ల ఇలాంటి సంఘటనలు మరింత పెరిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఉచిత బస్సు పథకాలు పేదలు, మహిళలు, నిరుద్యోగులకు ఉపయోగపడే విధంగా ఉండాలి. కానీ అదే సమయంలో ఆర్టీసీ కార్మికుల హక్కులు, భద్రత, సంక్షేమం కూడా సమానంగా పరిగణించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.ప్రజల ఇబ్బందులను తగ్గించడంతో పాటు, కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. చర్చల ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనడం మాత్రమే ఈ సంక్షోభానికి మార్గం అని భావిస్తున్నారు. చూడాలి సమ్మె ప్రభావం ఏ విధంగా ఉండబోతుందో.

## ముదిమాణిక్యంలో జల పఖ్వాడ

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో బుధవారం రోజు జల మహోత్సవ పఖ్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటింటికి నల్ల కనెక్షన్, ప్రతి ఇంటికి నీరు అందించడం ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. గ్రామంలో ప్రచారంతో పాటు గ్రామపంచాయతీలో ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జ్ఞానేశ్వరి, పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్, వార్డు సభ్యులు పచ్చిమట్ల శ్రీనివాస్, జగన్, సరస్వతి, ఏఎన్ఎం స్వాతి,ఆశ వర్కర్ సునీత, విఓఏ, వీఏఓ లు మాద సరళ, చీల వసంత గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మిల్లర్లు తరుగు పేరట రైతులను ...ఇబ్బంది పెట్టొద్దు... ఎమ్మెల్యే.

వీణ వంక ,ప్రభాతవార్త :



రైస్ మిల్లర్లు వారిధాన్యాన్ని తరుగు పేరట ఇబ్బంది పెట్టకుండా ధాన్యాన్ని దించుకోవాల నీ స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం వీణవంక మండల కేంద్రంలో ఐ కె పి ఆధ్వర్యములో మహిళా సమైక్య ఏర్పాటు చేసిన వారిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం రైతులు విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను .సద్వినియోగం కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రాజమల్లు, గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన, జమ్మికుంట మున్సిపల్ ఛైర్మన్ దిలీప్, ఇంచార్జి ఎంపిడిఓ శ్రీధర్, ఐకేపీ ఎ పి ఎం సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత శ్రీనివాస్, ఉప సర్పంచ్ తాళ్ళ పల్లి మహేష్, మార్కెట్ డైరెక్టర్ లు మాదాసు సునీల్, సతీష్, ఐకేపీ సిబ్బంది ఘనశ్యాం, ఆనంద్, తిరుపతి తో పాటు మహిళా సంగ నేతలు పాల్గొన్నారు......... పాదయాత్ర కు తరలిరావాలి.... ఎమ్మెల్యే. హుజురాబాద్ మండలములోని సిరసపల్లి లో నిర్మించ తలపెట్టిన డంప్ యార్డ్ రద్దుకు గురువారం తలపెట్టిన పాదయాత్రకు వీణవంక మండలము లో నీ అన్ని గ్రామాలనుండి వేలాదిగా తరలివచ్చి పాద యాత్రను విజయ వంతం చేయాలని కోరాడు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మ్యాదగోని తిరుపతి, మండల కుమార్, మాజీ ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ కుమార్ తో పాటు వివిధ గ్రామాల బి ఆర్ ఎస్ నేతలు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మృతి చెందిన ఎల్ఐసి ఏజెంట్ కుటుంబానికి వెల్ఫేర్ అసోసియేషన్ పక్షాన 25వేల నగదు అందజేత..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన ఎల్ఐసి (జీవిత భీమా) ఏజెంటు కుసుమ శ్రీనివాస్ ప్రమాదవశాత్తు ఆదివారం ఆక్సిడెంట్‌లో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి బుధవారం ఎల్ఐసి ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హుజురాబాద్ బ్రాంచి సభ్యులు మృతుని కుటుంబానికి అసోసియేషన్ నుండి 25వేల నగదు భార్య, పిల్లలకు సంఘం అధ్యక్షులు పంజాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నర్సింహారెడ్డి చేతుల మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పంజాల ప్రభాకర్ మాట్లాడుతూ ప్రమాదభీమా చేయించే ఏజెంటుకే ప్రమాదం జరిగి ఆ కుటుంబం ఈరోజు రోడ్డున పడిందని, ఎవరైన నిత్య జీవితంలో రోజువారి ఖర్చులు తగ్గించుకుని కుటుంబంలో సంపాదించే వ్యక్తికి ఎంతో కొంత జీవితభీమా పాలసీ కలిగి ఉండాలని ఈరోజు ఆ భీమా మృతున్ని కుటుంబాన్ని ఆదుకుంటుందని ఆయన అన్నారు. మా మధ్యలో ఇంతకాలంగా ఉన్న తోటి మిత్రుడు కుసుమ శ్రీనివాస్ వందలాది కుటుంబంలోని పెద్దలకు జీవితభీమా కల్పించి ఈరోజు ఆయన ప్రమాదంలో

మృతిచెందడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కొండ తిరుపతి, వడ్డె రమేష్, నాగవెల్లి శ్రీనివాస్, బుచ్చిరాములుతో పాటు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఏజెంట్లు పలువురు పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డ్ పై నిరసన..

**24గంటల్లో డంపింగ్ రద్దు చేయాలి.. గంగాడి కృష్ణారెడ్డి.**

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

హుజురాబాద్ మండలంలోని సిర్సపల్లి శివారులో ప్రభుత్వం ముందుగా ఏర్పాటు చేయతలపెట్టిన డంపింగ్ యార్డ్ పై బీజేపీ నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతూ పర్యావరణానికి విఘాతం కలిగించే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బిజెపి శ్రేణులు బుధవారం అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా నిబంధనలకు విరుద్ధంగా జనవాసాల మధ్య



డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే చూస్తూ ఊరుకోమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని 24 గంటల్లోగా వెనక్కి తీసుకోకపోతే ఉద్యమాన్ని కుదురుతం చేస్తామన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే కాంగ్రెస్ పార్టీకి పతనం తప్పదు అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నినాదంతో ముందుకు వెళ్తామని ఆయన హెచ్చరించారు. సిర్సపల్లి శివారులో వేస్ట్ టు ఎనర్జి పేరుతో ప్రభుత్వం చేపడుతున్న ఈ ప్రాజెక్టును తక్షణమే రద్దు చేయాలంటూ బిజెపి రోడ్డుపై కేటాయించి డంపింగ్ యార్డ్ హటావో హుజురాబాద్ బచావో.. అంటూ నినాదాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. వరంగల్ కరీంనగర్ ప్రధాన రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బిజెపి నేతలను పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి ఉధృతంగా మారింది. జిల్లా అధ్యక్షుడు గంగడి కృష్ణారెడ్డి పలువురు కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో పోలీసులకు బిజెపి కార్యకర్తలకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. అరెస్టు చేసిన వాళ్లందరిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన డంపింగ్ యార్డ్ రద్దు అయ్యే వరకు పోరాటం ఆగదని బిజెపి శ్రేణులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపద రావు పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ రాజేష్ ఠాకూర్ లతోపాటు వందలాది మంది పాల్గొన్నారు.

## కోర్కల్ మానేరుకు....సాండ్ టాక్సీ మంజూరీ చేయాలని..

**.ట్రాక్టర్ యజమానులు,డ్రైవర్ల దీక్ష.**

వీణవంక, ప్రభాత వార్త:

మండలములోని కోర్కల్ మానేరు కు సాండ్ టాక్సీ పేరుతో ఇసుక రీచ్ ను మంజూరీ చేయాలని కోరుతూ బుధవారం ఆ గ్రామ ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లు ఆ గ్రామ సర్పంచ్ భర్త అనిల్ మద్దతు తో సుమారు వంద మంది అగ్రామ లారీల ఇసుక రీచ్ రహదారికి అడ్డంగా దీక్ష చేపట్టారు. మా గ్రామమునుండి లారీల ద్వారా ఇసుకను తరలించే ఇసుక రీచ్ ఏర్పాటు చేసి తరలిస్తున్నారని, మేము గత కొన్ని సంవత్సరాలుగా తహశీల్దార్, కార్యదర్శి, ఇందిరమ్మ గృహ అనుమతులతో ఇసుక ను మా ట్రాక్టర్ల ద్వారా సరఫరా చేసేవారమని, మేము ఫైనాన్స్ ల ద్వారా ట్రాక్టర్లు కొనుగోలు చేశామని, మా గ్రామ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తే పోలీసులు పట్టుకొని కేసు లు చేస్తున్నారని, దీని వల్ల తీవ్ర మనీ, వెంటనే సాండ్ టాక్సీ రీచ్ మంజూరీ ఇచ్చి మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లు, కార్మికులు కోరుతున్నారు. ....మా ఇసుకను లారీలతో తరలిస్తున్నారు......మా ఇసుకను లారీలతో కాకుండా , గ్రామములోనిమాకు ట్రాక్టర్ల సరఫరా చేసేందుకు సాండ్ టాక్సీ పేరుతో రీచ్ మంజూరీ ఇచ్చి మాకు ఉపాధి కల్పించాలనీ వారు కోరుతున్నారు. సమ్మె స్థలానికి చేరుకొన్న పోలీసులు రీచ్ రహదారికి అడ్డంగా కాకుండా వేరే ప్రాంతములో శాంతి యుతంగా దీక్ష చేసుకోవాలని ఆదేశించడంతో వేరే చోట దీక్ష చేశారు.



## హుజూరాబాద్ వార్త

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ చైర్ పర్సన్ స్వప్న..

**రైతులకు మార్కెట్ లో అన్ని సౌకర్యాలు.. కల్పించాం..**

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

జమ్మికుంట పాత మార్కెట్ కార్యాలయ ప్రాంగణం యందు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జమ్మికుంట ఆద్వర్యంలో తెలంగాణా రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ద్వార వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ చైర్ పర్సన్ శ్రీమతి పుల్లూరి స్వప్న సదానందం మరియు పాలకవర్గ



సభ్యులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ స్వప్న మాట్లాడుతూ రైతులు మీరు పండించిన వరి ధాన్యమును గ్రామాల్లల్లో తక్కువ ధరలకు అమ్మి నష్టపోకుండా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు గ్రేడ్ – ఏ రకానికి ధర 2,389 రూపాయలకు అమ్ముకోవాలని, రైతులకు అందుబాటులో త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, అన్నీ సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. రైతులు నేరుగా మార్కెట్ యార్డ్ కి వచ్చి మీ యొక్క ధాన్యమును అమ్ముకోవాలని, ఎండలు ఎక్కువగా ఉన్నందున అధికారులకు సూచనలిస్తూ రైతులకు బార్దాన్ సంచులు, సుతీలు, అందుబాటులో ఉంచుతూ కాంటాలు తొందరగా అయ్యే విధముగా చూసుకోవాలన్నారు. ఆకాల వర్షం వచ్చినప్పుడు రైతులకు టార్పలిన్స్ ఇవ్వాలని, తేమ సాకుతో మిల్లుల వద్ద కోతలు, తరుగు పెడితే వెంటనే మా దృష్టికి తీసుకవస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో వైస్ – చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, కమిటి గౌరవ సభ్యులు, శ్రీపతి రెడ్డి, సూర్య, రాజేశ్వర్ రావు, సదానందం, దీక్షి త్, తిరుపతి, శ్రీనివాస్, రషిద్, సునీల్, శ్యాం కుమార్, మార్కెట్ సిబ్బంది, అడ్తిదారులు, ఖరీదుదారులు, హమాలీ, దాడువాయి కార్మికులు, రైతుసోదరులు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా మ్యాకమల్ల అశోక్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆమోదం మేరకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ప్రకటించారు. మంగళవారం నూతన జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీలో మ్యాకమల్ల అశోక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా నియామకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మ్యాకమల్ల అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నికార్సైన కార్యకర్తగా గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీ ఆదేశాల మేరకు నిబద్ధతతో కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించడం జరిగిందని, ఆ సేవలను పార్టీ గుర్తించి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా పార్టీకి సేవ చేసే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. నా నియామకం కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత గల ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. పార్టీ ఆదేశాలను పాటిస్తూ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. తన నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబులకు, జమ్మికుంట పట్టణ, మండల గ్రామస్థాయి ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కార్యదర్శిగా నియమితులైన మ్యాకమల్ల అశోక్ ను కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కూల్ సీట్లను సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మే14న లాటరీ పద్ధతిలో విద్యార్థుల ఎంపిక**



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: గిరిజన విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కూల్ సీట్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. 202627 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో 3, 5, 8 తరగతుల్లో ప్రవేశం కొరకు జిల్లాలోని గిరిజన విద్యార్థినీ విద్యార్థులు మే 7 సాయంత్రం 5 గంటల లోపు కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని సూచించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు మొత్తం 5 సీట్లు కేటాయించడం జరిగిందని, ఇందులో 3 తరగతిలో లంబాడ బాలికలకు 1, బాలురకు 1, ఎరుకుల బాలురకు 1 చొప్పున కేటాయించామని తెలిపారు. అలాగే 5 తరగతిలో గోండు బాలురకు 1, 8 తరగతిలో లంబాడ బాలికలకు 1 చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతంలో 200000, గ్రామీణ ప్రాంతంలో 150000 ఉండాలని, ఆదాయం, కులం, పుట్టిన తేదీ, చదువు ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలను జత చేసిన దరఖాస్తులను మే 7 లోగా కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు. వచ్చిన దరఖాస్తుల నుండి మే 14న లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక ప్రక్రియ ఉంటుందని, సందేహాలకు 9502664044, 9959914511 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష వివరించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వ్యక్తికి మూడు రోజుల జైలు




**రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష పడిందని రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికిన 3 మందిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ఎదుట బుధవారం హాజరుపరిచారు. ఇందులో ఒక వ్యక్తి రెండవసారి మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడటంతో అతనికి 3 రోజుల జైలు శిక్ష విధిస్తూ మేజిస్ట్రేట్ తీర్పునిచ్చారు. మిగిలిన ఇద్దరికి మొత్తం 4000 రూపాయల జరిమానా విధించారు. శిక్ష పడిన వ్యక్తిని వెంటనే కరీంనగర్ జిల్లా జైలుకు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ రాజేశ్వరరావు మాట్లాడుతూ ఎవరైనా మద్యం తాగి వాహనం నడిపితే వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధ్ రించ డం తప్పనిసరి అని, ఎా ఎ్ ా న్ ఎ్ ( తా ల ు ఎల్లప్పుడూ దగ్గర ఉంచుకోవాలని చెప్పారు. అతివేగం ప్రమాదకరమని, రాంగ్ రూట్ లో ప్రయాణిం చకుండా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలియజేశారు.

# ఇంటర్ ఫలితాల్లో మైనారిటీ గురుకులాల రికార్డు స్థాయి విజయం

**రాష్ట్ర స్థాయి ర్యాంకర్లను స్వయంగా అభినందించిన కలెక్టర్**

**ప్రతిభావంతులైన విద్యార్థులు పోటీ పరీక్షలపై గురి పెట్టాలి**



పెద్దపల్లి, ప్రభాతవార్త: ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో జిల్లాలోని మైనారిటీ గురుకుల విద్యాసంస్థల విద్యార్థులు అద్భుతమైన మార్కులతో రాష్ట్ర స్థాయిలో సత్తా చాటారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల ప్రతిభను కొనియాడుతూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం వారిని తన ఛాంబర్లో ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పి. నరేష్ కుమార్ నాయుడు విద్యార్థులను కలెక్టర్ వద్దకు తీసుకువెళ్లి ఫలితాల వివరాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి విద్యార్థితో వ్యక్తిగతంగా మాట్లాడి వారు సాధించిన మార్కులను అడిగి తెలుసుకున్నారు. చంద్ర వైష్ణవి 500 మార్కులకు గాను 491 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ సాధించడమే కాకుండా, టిజిఎంఆర్.ఈఐఎస్ సంస్థలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు కలెక్టర్ గుర్తించారు. అలాగే నిదా కౌనిన్ 1000 మార్కులకు 990 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 7వ ర్యాంక్, మనోఙ్న 440 మార్కులకు 436 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ సాధించగా, లక్ష్మీ ప్రసన్న 1000 మార్కులకు 981 మార్కులు సాధించి టిజిఎంఆరఈఐఎస్ సంస్థలో రెండవ స్థానం పొందింది. ఇతర విద్యార్థులు శ్రీ శాంతి (482/500), షీబా (480/500), కె. హర్షిత (485/500), సువర్ణ రాణి (943/1000), నస్రీన్ (891/1000), అఖిల (973/1000), రిమ్షా (964/1000) మరియు శివ సంజన, శ్రీ హర్షిత (ఇద్దరూ 455/470) సాధించిన మార్కుల పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి ఇప్పటి నుంచే పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

# మున్సిపల్ చైర్మన్ మల్లన్నను కలిసిన ఆరెల్లి మల్లేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మున్సిపల్ నూతన చైర్మన్ నూగిళ్ల మల్లన్నను తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్, పాత్రికేయులు కుషనపల్లి సహకుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం పెద్దపల్లి మున్సిపల్ ఆఫీస్‌లోని చైర్మన్ ఛాంబర్‌లో మల్లన్నను కలిసి మొక్క అందజేశారు. మల్లేష్ మాట్లాడుతూ.. పెద్దపల్లి పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్ వన్ దిశగా అభివృద్ధి చేయాలని మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లన్నను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో మున్సిపల్ యంత్రాంగం చురుగ్గా వ్యవహరించాలని, పట్టణ సుందరీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

# మీ పిల్లల మేధో శక్తి అభివృద్ధే లక్ష్యం

గోదావరిఖని, ప్రభాతవార్త:




పిల్లల మేధో వికాసం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఐసిడిఎస్ రామగుండం ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రథమ్ ఎన్జీవో సహకారంతో ఎస్ఆర్ఎం స్కూల్ రెడీనెస్ మేళాను ఘనంగా నిర్వహించారు. 41, 54, 53, 40 డివిజన్ల పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆకట్టుకుంది. అంగన్వాడి ప్రీస్కూల్ పిల్లల సంఖ్యను పెంచడం, వారి అభివృద్ధిని వివిధ కోణాల్లో అంచనా వేయడం. పిల్లల మానసిక, శారీరక, సామాజిక వికాసాన్ని పరిశీలిం చే విధంగా పలు స్టాల్స్‌ను ఏర్పాటు చేసి, వివిధ కార్యకలాపాల ద్వారా వారి ప్రతిభను అంచనా వేశారు. ఇలాంటి ఎస్ఆర్ఎం మేళాలు అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల హాజరు పెరగడానికి, వారి నేర్చుకునే సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్లు సూర్య, ముస్తఫా, గట్ల రమేష్, జయప్రద పాల్గొని కార్యక్రమాన్ని అభినందించారు. అలాగే రామగుండం ప్రాజెక్టు సీడీపీఓ అలేఖ్య పటేల్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, సహాయకులు, పిల్లల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పెద్దపల్లి వార్త



## తెలుకుంట గ్రామంలో బడిబాట



జూలపల్లి, ప్రభాతవార్త: జూలపల్లి మండలం తెలుకుంట గ్రామంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ తెలుకుంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్, గ్రామ ప్రజా ప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జూలపల్లిలో కొలువుదీరిన నూతన తహశీల్దార్

**పుష్పగుచ్ఛాలతో అభినందించి, శాలువాతో సత్కరించిన స్థానిక నేతలు**

**మండల అభివృద్ధికి సహకరించాలని కోరిన సర్పంచ్‌లు,**



జూలపల్లి, ప్రభాతవార్త: కార్యాలయంలో బుధవారం తహశీల్దార్ బి.దత్తు ప్రసాద్ ని స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఆయనకు సాదర స్వాగతం తెలుపుతూ పుష్పగుచ్ఛాలతో అభినందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండల అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని నాయకులు తెలిపారు తహశీల్దార్ మాట్లాడుతూ.. నిబంధనల మేరకు పారదర్శకమైన పాలన అందిస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అబ్బాపూర్ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు, కీచులాటపల్లి సర్పంచ్ మెండ తిరుపతి, కుమ్మరికుంట ఉప సర్పంచ్ ఆవుల శ్రీనివాస్, కాచాపూర్ ఉప సర్పంచ్ దాడి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని బిజెపి మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్ హెచ్చరించారు. బుధవారం కమాన్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు. తమిళనాడు ఎన్నికల సభలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీపై చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. రమేష్ మాట్లాడుతూ ఉగ్రవాదులను ప్రోత్సహించిన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ, దేశ ప్రధానిని ఉగ్రవాది అని అభివర్ణించడం వారి నీచమైన రాజకీయ సంస్కృతికి స్పష్టమైన ప్రతీక అని పేర్కొన్నారు. సమానత్వం మరియు ప్రజాస్వామ్య విలువల గురించి మాటలకే పరిమితమవుతున్న కాంగ్రెస్ పార్టీ, దాదాపు 60 సంవత్సరాల పాటు దేశాన్ని పాలించినప్పటికీ ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలకు దిగజారడం వారి రాజకీయ వైఫల్యానికి పరాకాష్ట అని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పోల్సాని సంపత్ రావు, కావేటి రాజగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్, మండల ఉపాధ్యక్షులు మేడగొని శివయ్య, కోశాధికారి గాదాసి సతీష్, ముంజ రాజేందర్, శివ, యువమోర్చ మండల అధ్యక్షుడు రేండ్ల వేణు, పోగుల రాజు, కుక్క అంజి, సిందే శివ, సాయిలతో పాటు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పేద ఆడబిడ్డ వివాహానికి రూ.10,116 కానుక

### సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న

గంగాధర,ప్రభాత వార్త :



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్న గంగాధర గ్రామ సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి శ్రీ రాజన్న మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల వివాహానికి ..10,116 ఆర్థిక సాయం అందజేస్తానని ప్రకటించారు బుధవారం గంగాధర గ్రామానికి చెందిన గంగాధర పోచమలయ్య కుమార్తె ఎలాగందుల చంద్రకళ కొండయ్య కుమార్తె వందన వివాహ వేడుకకు హాజరై నూతన వదువును ఆశీర్వదించి వధువు కుటుంబానికి ..10,116 నగదును పెళ్లి కానుకగా అందజేశారు."గ్రామంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉండటమే నా లక్ష్యం అని ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదని ఇచ్చిన మాట ప్రకారం సహాయాన్ని అందిస్తున్నా అని సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి శ్రీ రాజన్న తెలిపారు, భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నా వంతు కృషి చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మల్యాల లో రోజువారి మార్కెట్ పై మలుపు తిరిగిన వ్యవహారం !

మల్యాల/ప్రభాతవార్త

మల్యాల మేజర్ పంచాయతీలో రోజువారి మార్కెట్ రుస్సు వసుళ్ల వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది, ఈ నెల 9న నిర్వహించిన టెండర్ల సందర్భంగా రోజువారి సంతకు మినహాయింపు ఇచ్చి కేవలం వారసంతకే వేలం నిర్వహించగా, గ్రామానికి చెందిన డైలీ మార్కెట్ చిరు వ్యాపారులు ఎంతో సంతోషపడ్డారు, అయితే పట్టుమని 15 రోజులు గడవకముందే మళ్లీ కథ ముందుకు వచ్చింది, దినవారి మార్కెట్లో కూరగాయలు అమ్మే వ్యాపారులతో పాటు బజ్జి ఐస్ క్రీమ్ పండ్ల వ్యాపారులు పంచాయతీకి రుసుము చెల్లించాల్సిందేనని బుధవారం తేల్చి చెప్పడంతో పాటు రుసుమును వసూలు చేయడం ఇప్పుడు మల్యాలలో చర్చా నియాంశంగా మారింది, టెండర్ల నిర్వహణలో ఒక విధంగా ప్రకటించి, దినవారి మార్కెట్ కి ఎటువంటి వేలం వేయకుండా మళ్లీ వసూలు చేయడమేమిటని తమకు న్యాయం చేయాలని చిరు వ్యాపారస్తులు కోరుతున్నారు, అయితే అధికారులు కూడా టెండర్ల ప్రక్రియలో కేవలం వారసంతకే వేలం నిర్వహించినట్టు ప్రకటించడం కూడా గమనార్హం.

## రామ మందిర నిర్మాణానికి మూడు లక్షల విరాళం అందించిన భక్తుడు

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన శ్రీరామ మందిర నిర్మాణానికి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో చేపట్టిన నిధుల సేకరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామానికి చెందిన నల్ల సంజీవ్ అనే భక్తులు మూడు లక్షల 99 రూపాయల విరాళాన్ని అందజేసినట్లు ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ ఎల్లాల జనార్దన్ రెడ్డి తెలిపారు, సుమారు 2 3 కోట్ల భారీ వ్యయంతో నిర్మించ తలపెట్టిన శ్రీ రామ మందిర నిర్మాణానికి గ్రామస్తుల నుండి మంచి స్పందన లభిస్తుందని, బుధవారం 5 లక్షల పైగా విరాళాలు సేకరించడం జరిగిందని, ఇప్పటివరకు 40 లక్షల వరకు నిధుల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు,

## కొండగట్టు రాజగోపురం ద్వారాల ను పరిశీలించిన ఈవో అంజనారెడ్డి

మల్యాల/ ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి రాజగోపురం ప్రధాన ముఖ ద్వారామరమ్మతు పనులను బుధవారం ఆలయ ఈవో అంజన రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు, రాజ గోపురానికి ఉన్న రెండు ద్వారాలు విభిన్న మై ఉన్న వాటిని మరమ్మతు చేసే పనులు భాగంగా ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు, ఆలయ స్థానాచారి కపిందర్, ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి అధికారులు పాల్గొన్నారు

## ఓబులాపూర్ అంగన్వాడీ కేంద్రాలలో పండగలా శ్రీమంతాలు

మల్యాల/ ప్రభాతవార్త



పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామంలో బుధవారం అంగన్వాడి కేంద్రాలలో గ్రామ సర్పంచ్ గ్యాతం కుమార్ ఆధ్వర్యంలో చిన్నారులకు, అక్షరాభ్యాసాలు అన్నప్రాసన, గర్భిణీలకు శ్రీమంతల కార్యక్రమాలను పండగల ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సర్పంచ్ కుమార్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్ర ద్వారా చిన్నారులకు బాలింతలకు గర్భవతులకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు, తల్లిదండ్రులు పిల్లల ఎదుగుదల పట్ల పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించి, సంపూర్ణ ఆరోగ్య తెలంగాణకు పాటుపడాలన్నారు, పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టించి పౌష్టిక విలువలు గల ఆహారాలను అందించాలని, కేంద్రాలలో అందిస్తున్న పౌష్టిక ఆహారం పొందాలని సూచించారు, కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొన్నం మల్లేశం గౌడ్, అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి శ్రీ, సుజాత ఆశా వర్కర్లు వనిత, లక్ష్మి శ్రీ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం శ్రీనివాస్, టీచర్స్ కవిత, శ్రీలత అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు,

## కొండగట్టులో పెద్ద హనుమాన్ జయంతి ఏర్పాట్ల పరిశీలన



మల్యాల/ ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో మే నెల 11, 12, 13 తేదీలలో జరగనున్న హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించడం గాను బుధవారం జగిత్యాల డిఎస్పి రఘు చందర్ కొండగట్టు ఆలయ ఈవో అంజన రెడ్డి లు కలిసి ఆలయంలో ఏర్పాట్లను పరిశీలించారు, ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాటు చేయాలని , ఈ సందర్భంగా అన్నదాన సత్రం కళ్యాణకట్ట, పార్కింగ్ స్థలాల్లో పరిశీల చేశారు, జయంతికి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను సూచించారు, మల్యాల సిఐ నీలం రవి, ఎస్ఐ నరేష్ కుమార్ , అవుట్ పోస్ట్ ఎఎస్ఐ చిలుక శ్రీనివాస్,ఇన్చార్జి డి ఈ రఘు నందన్, ఆలయ ఏ ఈ ఓ హరిహరనాథ్ ,సూపరిడెంట్ సునీల్ ,చంద్రశేఖర్ ఆలయ



# చొప్పదండి వార్త



## మల్యాల లో మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం

మల్యాల/ ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నీ ఉగ్రవాదిగా అగౌరవంగా వ్యాఖ్యానించడం, దేశ ప్రజలను, భారత ప్రధానిని అవమానించడమేనని ఖ ర్గే వెంటనే క్షమాపణలు చెప్పాలని బుధవారం మల్యాల మండల కేంద్రంలో బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు,కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. మండల శాఖ అధ్యక్షులు మల్లేశం, బీజేవైఎం అధ్యక్షులు పొనుగంటి గౌతం. రాచర్ల రాములు. మాజీ ఎంపిటిసి రాచర్ల రమేష్. నాయకులు గుండేటి గంగారం.. నీలం రవి. జనగం రాములు. తదితరులు పాల్గొన్నారు

## గొర్రె గుండంలో బాల్య వివాహాలపై అవగాహన

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలంలోని గొర్రెగుండంలో బుధవారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం చైల్డ్ లైన్ అధికారి రజిత మాట్లాడుతూ, బాల్య వివాహాల నిరోధక చట్టం ఫోక్సో చట్టం పై వివరించారు, అంతేకాకుండా మత్తు పదార్థాల మాదక ద్రవ్యాలకుదూరంగా ఉండాలని, మహిళలు బాలికల ఫిర్యాదులకు 1098 కి కాల్ చేయాలని, 18 లోపు అమ్మాయిలకు 21 లోపు అబ్బాయిలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా కూడా ఉంటుందని వివరించారు, బాలికలకు సమస్యలు ఉంటే గ్రామంలో నియమించిన కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు, కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుంకే అంజలి లచ్చయ్య కార్యదర్శి అజేందర్, పాఠశాల హెచ్ఎం రాజశేఖర్, అంగన్వాడి టీచర్ హరిత, ఆశ వర్కర్స్ స్వప్న పాల్గొన్నారు

## సెల్ ఫోన్ లను చిన్నారులకు దూరంగా ఉంచాలి

మల్యాల /ప్రభాతవార్త



చిన్నారులకు తల్లిదండ్రులు సెల్ ఫోన్ లు ఇవ్వకూడదని, వాటికి దూరంగా ఉంచాలని ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్ట్ సిడిపిఓ వీరలక్ష్మి శ్రీ అన్నారు, బుధవారం మల్యాల మండలం తాటి పెళ్లి లో అంగన్ వాడి కేంద్రాలలో చిన్నారులకు అక్షరాభ్యాసాలు అన్నప్రాసన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, చిన్నారుల పై తీవ్ర ప్రభావం చూపుతున్న సెల్ ఫోన్లను ఇవ్వకుండా, వారి పోషణ ఎదుగుదలపై దృష్టి సారించాలన్నారు, పిల్లలు గర్భవతులలో రక్తహీనత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు, కార్యక్రమంలో సర్పంచ్ మెట్పల్లి అనిత, సూపర్వైజర్ పవిత్ర, శారద అంగన్వాడి టీచర్లు మణెమ్మ ,వసంత, గంగ, ధర్మవతి పాల్గొన్నారు,

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం: మండలంలోని యశ్వంతరావుపేట ప్రాథమిక పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రఘునందన్ ఆధ్వర్యంలో 5 వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక డ్రెస్ కోడ్ తో ఆన్లైన్ ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, సి ఆర్ పి పురుషోత్తం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైభవంగా నృసింహస్వామి నవరాత్రోత్సవాలు ప్రారంభం

ధర్మపురి, ప్రభాతవార్త.



ధర్మపురి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి దేవస్థానంలో బుధవారం స్వామివారి నవరాత్రోత్సవాలను వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయం వేళలో దేవస్థానం అధికారులు, అర్చకులు, భక్తులు మంగళ వాయిద్యాలతో గోదావరి నదికి వెళ్లి, గోదావరి తీరాన పూజలు నిర్వహించిన అనంతరం బిందె తీర్థాన్ని ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం దేవాలయంలో స్వామివారికి స్వస్తి పుణ్యా వచనం, ఋుత్విక్వరణం, కలశ స్థాపన, పంచోపనిషత్తులతో అభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం వేళలో సహస్ర కలశ స్థాపన, నవగ్రహ పూజలు, నిత్య హోమం నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకొని, పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, పాలకమండలి మాజీ చైర్మన్ జక్కు రవీందర్, వేద పండితులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంజాయితో పట్టుబడ్డ యువకుడిపై కేసు నమోదు

ధర్మపురి, ప్రభాతవార్త.

గంజాయితో పట్టుబడిన మంచిర్యాల జిల్లా, లక్షట్ పేట్ మండల కేంద్రానికి చెందిన ఈసారపు ప్రణీత్ కుమార్ అనే యువకుడిని బుధవారం ధర్మపురి పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఎస్సై మహేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ప్రణీత్ కుమార్ కొన్ని సంవత్సరాల నుండి గంజాయి తాగడానికి అలవాటు పడ్డాడు. ప్రవీణ్ కుమార్ ధర్మపురి పట్టణంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ వద్దకు రాగా, తన వద్ద గంజాయి ఉన్నట్టు తెలుసుకున్న పోలీసులు వెంటనే అతని వద్దకు వెళ్లి తనిఖీ చేయగా, తన వద్ద 60 గ్రాముల గంజాయి లభించింది. గంజాయిని స్వాధీన పరుచుకుని, నిందితుడు పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. మత్తు పదార్థాలు సేవిస్తే వారిపై కఠిన చర్యలు



## వడదెబ్బతో వ్యక్తి మృతి

ధర్మపురి, ప్రభాతవార్త.

మద్యం అధికంగా సేవించడంతోపాటు వడదెబ్బ తగిలి ఓ వలస కూలి మృతి చెందాడు. ఆంధ్రప్రదేశ్, బాపట్ల జిల్లా, చీరాల ప్రాంతానికి చెందిన మహేష్ (28) అనే యువకుడు కూలి పని నిమిత్తం ధర్మపురికి వలస వచ్చాడు. కాగా బుధవారం కమలాపూర్ రోడ్డులోని ఇందిరమ్మ ప్లాట్స్ గల సమీపన ఓ చెట్టు కింద ఒక వ్యక్తి మరణించి ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎంతో సీఐ రాం నర్సింహారెడ్డి, ఎస్ఐ మహేష్ లు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## నృసింహాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే పూజలు

.ధర్మపురి, ప్రభాతవార్త.



ధర్మపురి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి దేవాలయాన్ని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బుధవారం దర్శించుకుని, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు, వేద పండితులు దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ఎమ్మెల్యే పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్ స్వామివారి శేషవస్త్రం తో పాటు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని దమ్మన్నపేట, చిలువకోడూర్ అంగన్వాడి కేంద్రాలలో గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో ఆటలు, పాటలు, కథలు చెప్పించడం, నృత్యాలు వంటి వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ సైన్ల రజిత మాట్లాడుతూ, వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఆకుకూరలు, పండ్లు, పండ్ల రసాలు వంటి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. అలాగే ఎక్కువగా నీరు తాగడం, మధ్యాహ్నా సమయంలో ఎండలో బయటకు వెళ్లకుండా ఉండడం వంటి జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో చిలువకోడూర్ అంగన్వాడి టీచర్ కందుకూరి లావణ్యతో పాటు ఇతరులు పాల్గొన్నారు



## సఫాయి కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట గ్రామ పంచాయతీలో సఫాయి కార్మికుడిగా పని చేసి ఇటీవల మృతి చెందిన సొల్లు నర్సయ్య కుటుంబానికి గ్రామ సర్పంచ్ రాజు మంగళవారం ఆర్థిక సాయం అందించారు. కుటుంబ సభ్యురాలు సొల్లు తారకు15 వేల నగదు తో పాటు 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రభాతవార్త కోనరావుపేట

కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య అన్నారు బుధవారంకోనరావుపేట మండల కేంద్రంలో సింగల్ విండో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు, ఈ ప్రారంభోత్సవంలో వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ పాషా, సర్పంచులు కాశీరాం, ఏపీఎం రాజేశం సింగల్ గుండు ప్రత్యేక అధికారి లచ్చయ్య మార్కెట్ డైరెక్టర్లు , మాజీ సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి మాజీ జెడ్పిసి గొట్టే రుక్మిణి మాజీ ఎంపీటీసీ దేవరకొండ నరసింహ చారి ఏఈఓ రమేష్ రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

చందుర్తి, ప్రభాతవార్త

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన కొమ్ము నర్సయ్య పద్మ కూతురు రుచిత వివాహం కు మూడపల్లి సర్పంచ్ చిలుక మల్లేశ్వరి, అంజిబాబు బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. రుచిత వివాహం ఈ నెల 29న ఉండగా నిరుపేద కుటుంబం కావటం తండ్రి నర్సయ్య అప్పుల బాధ తో మృతి చెందగా పెళ్లి చేయటానికి ఆర్థిక ఇబ్బందులు ఉండటం తో చిలుక మల్లేశ్వరి, అంజి బాబు ను సంప్రదించగా తన వంతు సహాయం గా రూ.10 వేల ఆర్థిక సాయం అందజేసి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. మల్లేశ్వరి అంజి బాబులకు కిష్టంపేట గ్రామ మాజీ సర్పంచ్ కొమ్ము రమేష్, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

## విద్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

చందుర్తి ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని, గ్రామీణ ప్రాంతాల నుంచే గొప్ప భవిష్యత్తులు ఆవిర్భవిస్తాయాని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. చందుర్తి మండలం సనుగుల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గత విద్యా సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను అభినందించి వారికి ప్రశంస పత్రాలు అందజేసి వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం అయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు వారి తరగతి గదుల్లో రూపుదిద్దుకుంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్ద ఉంచుకుని విద్యా వ్యవస్థలో పెను మార్పులకు స్వీకారం చుట్టారాన్నారు. విద్యార్థులకు ఒకే రకమైన భోజనం అందజేయాలని కామన్ డైట్ మెనూ అమలు చేస్తున్నట్లు తెలిపారు. కాస్మోటిక్ చార్జీలను డైట్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు. చిన్నారులకు పోషకాహారంతో భోజనం పెట్టాలని ఉదయం టిఫిన్లు ప్రారంభించి మధ్యాహ్నం పౌష్టిక ఆహారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి జూనియర్ కాలేజీలో ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బొడిగె లావణ్యఅనిల్, ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, మాజీ జడ్పిటి సభ్యుడు నాగం కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

చందుర్తి, ఏప్రిల్ : ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యాధికారి వినయ్ కుమార్ అన్నారు. చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం, కాళోత్సవం పేరుతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలలో వినూత్నమైన బోధన అభ్యసన కృత్యాలతో ఒత్తిడి లేని చదువులు చెప్పడం జరుగుతుందన్నారు. ఆధునిక అవసరాలకు అనుగుణంగా ఆంగ్ల మాధ్యమంలో విద్యను అందించడం జరుగుతుందని, పిల్లల్లో సృజనాత్మక ఆలోచన, ప్రశ్నించే తత్వం, విలువల విద్యను అందిస్తూ సంపూర్ణ వికాసానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ మరాటి మల్లిక్ మాట్లాడుతూ... తల్లిదండ్రులు తమ పిల్లల్ని స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్ఈడి తెరపై గత సంవత్సర కాలంగా పాఠశాల నిర్వహించిన వివిధ వినూత్న కృత్యాలను తల్లిదండ్రులకు చూపించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకుంటాయి. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జీవన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎస్. జలంధర్ రెడ్డి, జితేందర్, ఉపాధ్యాయులు అనిత, కర్ర శ్రీధర్, బి.రాజు, సంపతి రమేష్, గ్రామ పాలకవర్గం, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకర**

**చందుర్తి ప్రభాతవార్త**

అంగన్వాడి కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ అన్నారు చందుర్తి మండలం ఎన్గల్, బండపల్లి అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు, క్లస్టర్ పరిధిలో ఎన్గల్ గ్రామంలో ఒకటవ అంగన్ వాడి కేంద్రంలో బుధవారం చిన్నారులకు గ్రామ సర్పంచి అసనిపర్తి శోభారాణి సుధాకర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ అన్నప్రాసన చేయించారు, ఈ సందర్భంగా సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, జన్మదిన వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు, అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు, పోషన్ పక్వాడ్



కార్యక్రమంలో భాగంగా పోషకాహార పదార్థాలతో కూడిన స్టాల్స్ ను ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు గడ్డం జ్యోతి, మాదాసు రమా, బుర్ర రేణుక, న్యాత పద్మ, గసికంటి రేణుక పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## మర్రిపల్లిలో విద్యా సంబరాలు





**వేములవాడ రూరల్ ప్రభాత వార్త**

వేములవాడ రూరల్ మండలం, మర్రిపల్లి గ్రామంలోని ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు గ్రామంలో విద్యా–సాంస్కృతిక వాతావరణాన్ని మరింత చైతన్యపరిచాయి. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకుని సభను సందడిగా మార్చాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఇల్లందుల లాస్య ప్రణీత్ హాజరై విద్యార్థుల ప్రతిభను అభినందించారు. పాఠశాల పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు. పాఠశాలలో చదువుతో పాటు సాంస్కృతిక కార్యకలాపాల్లోనూ విద్యార్థులు రాణించడం ఆనందదాయకమని సర్పంచ్ పేర్కొన్నారు. పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయగా, ఇటీవల ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన గ్రామ విద్యార్థులను ప్రత్యేకంగా సన్మానించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన ప్రధానోపాధ్యాయులు సుభాష్ రెడ్డిని సర్పంచ్ ఘనంగా సత్కరించడం వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సర్పంచ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి విద్యార్థులకు మార్గదర్శకత్వం అందిస్తే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. ఇలాంటి వార్షికోత్సవాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, వేదికపై మాట్లాడే ధైర్యం, సృజనాత్మకతను పెంపొందిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇల్లందుల లాస్య ప్రణీత్, ఏపీపీసీ మారం హరీష్, ప్రధానోపాధ్యాయులు సుభాష్ రెడ్డి, వందన, ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, వసంత, ఉప సర్పంచ్ రాచర్ల బాలకిషన్, వార్డు సభ్యులు జాగిరి మహేష్, పాటి వినీత్, మారం మల్లికార్జున్, సుధాగోని లచ్చయ్య, ఫారం అభిలాష్, సంకపెల్లి జ్యోతి, పూడూరి సౌజన్య, ఆసంపల్లి రమణ, చీకోటి ప్రవళిక, విద్యా వాలంటీర్లు అనిత, శివాని, భవాని, గ్రామస్తులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి

**చందుర్తి ప్రభాతవార్త**



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధర లభిస్తుందని, రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి అన్నారు, చందుర్తి మండలంలో బండపల్లి, రామారావు పల్లి, సనుగుల, దేవుని తండా తదితర గ్రామాలలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ చేలుకల తిరుపతి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తూ మద్దతు ధర ఇస్తున్నారన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచులు కటకం మల్లేశం, బొడిగె లావణ్య అనిల్, నరాగుల వాణి గంగ స్వామి, నరేష్ సీఈఓ శ్రీ వర్ధన్ డైరెక్టర్లు ఏనుగుల లచ్చిరెడ్డి, కరీం నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, మల్లారెడ్డి, అజయ్ రెడ్డి రైతులు పాల్గొన్నారు

## చందుర్తిలో మల్లికార్జున్ ఖర్గే దిష్టిబొమ్మ దగ్ధం

**చందుర్తి ప్రభాతవార్త**

జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ప్రధాని నరేంద్ర మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఖర్గే దిష్టిబొమ్మను బుధవారం దగ్ధం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం బాధాకరం అన్నారు చెన్నైలో జరిగిన కార్యక్రమంలో, ఖర్గే ప్రధాని మోదీని ఉద్దేశించి "రాజకీయ ఉగ్రవాది" (పొలిటికల్ టెర్రరిస్ట్ ) అని వ్యాఖ్యానించారని అన్నారు, ప్రధానిని ఉగ్రవాదితో పోల్చడంపై చందుర్తి మండల భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్రంగా స్పందిస్తు దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు, మల్లికార్జున్ ఖర్గే డౌన్... డౌన్...కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు, ఖర్గే వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు, బిజెపి నాయకులు దిష్టిబొమ్మను దగ్ధం చేస్తారన్న సమాచారం మేరకు పోలీసులు పహార కాసిన బిజెపి నాయకులు పోలీసుల కనుగప్పి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు, ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు పేరుక గంగరాజు నాయకులు మల్లేశం గడిగొప్పుల జీవన్, రాజశేఖర్, పాటి సుధాకర్, మర్రి రాజు, మహేష్, సిరికొండ తిరుపతి, తోట శంకర్ పాల్గొన్నారు



## ఎన్గల్ అంగన్వాడి కేంద్రాల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**చందుర్తి ప్రభాతవార్త**

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో అంగన్వాడి కేంద్రాల్లో బుధవారం వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు చిన్నారులకు పునాది లాంటివన్నారు, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాలు పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని అక్కడే మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు, అంగన్వాడీ కేంద్రాల్లో ఫ్రీ స్కూల్ కార్యక్రమాల ద్వారా శారీరక మానసిక భాష, సృజనాత్మకత అభివృద్ధి జరుగుతుందన్నారు, అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు ఆటపాటల ద్వారా ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యను అభ్యసిస్తారన్నారు, గ్రాడ్యుయేషన్ డే లో భాగంగా చిన్నాన్న సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి, అనంతరం చిన్నారులకు అసెస్మెంట్ కార్డులు అందజేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ శోభారాణి అంగన్వాడి ఉపాధ్యాయులు గడ్డం జ్యోతి, రమా, బుర్ర రేణుక, న్యాత పద్మ, గసికంటి రేణుక పిల్లల తల్లులు పాల్గొన్నారు

## ఖర్గే దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్న పోలీసులు

**.వేములవాడ రూరల్ ప్రభాతవార్త**

వేములవాడ రూరల్ మండలంలో భారతీయ జనతా పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు కూడి, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేయడానికి ప్రయత్నించారు. అయితే, అక్కడికి చేరుకున్న పోలీసులు దహనాన్ని అడ్డుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. దేశ ప్రధానిపై చేసిన వ్యాఖ్యలు అనుచితమని, అవి దేశ గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని నాయకులు పేర్కొన్నారు. ప్రపంచ వేదికపై భారత్ ప్రతిష్టను పెంచుతూ ముందుకు తీసుకెళ్తున్న నరేంద్ర మోదీపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమే అయినా వ్యక్తిగత దూషణలు అంగీకారయోగ్యం కావని అన్నారు. ఖర్గే వెంటనే ప్రధానమంత్రికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు నినాదాలు చేస్తూ తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. పోలీసులు జోక్యం చేసుకుని దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకోవడంతో కార్యక్రమం శాంతియుతంగా ముగిసింది.

## మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం



**ప్రభాతవార్త కోనరావుపేట**

కోనరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడుమిరియాలర్ బాలాజీమాట్లాడుతూ, ప్రపంచంలోనే విశ్వగురువుఖిగా పేరు ప్రఖ్యాతులు పొందిన నరేంద్ర మోదీపై మరియు బీజేపీ కార్యకర్తలపై ఒక జాతీయ పార్టీ అధ్యక్షుడై ఉండి ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని అన్నారు. మల్లికార్జున ఖర్గే తన వ్యాఖ్యలను వెంటనేఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ నాయకులనుఅడుగడుగునా అడ్డుకుంటామని బీజేపీ శ్రేణులుహెచ్చరించారు. ప్రజాస్వామ్య విరుద్ధం, రాజకీయ విమర్శలు విధానపరంగా ఉండాలి తప్ప, వ్యక్తిగత దూషణలకు దిగడం సరియన విధనంకాదు అని వారు పేర్కొన్నారు. మోదీ పట్ల ప్రపంచ దేశాలు, గర్వపడుతుంటే, ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ నెంబర్ గొట్టె రామచంద్రం, బీజేపీ నాయకులు బైరగోని సురేష్ గౌడ్, మోతుకు మోహన్, తిరుపతి, సుధాగోని సాయి గౌడ్, పిల్లి వెంకటి మల్లవేణి విజయ్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడొద్దు

**గతేడాది కొనుగోళ్ల ఆధారంగా ఏర్పాట్లు చేయండి**

**కేంద్రాల వద్ద టార్పాలిన్ తప్పనిసరి**

**మండలాల్లో అధికారులు సంయుక్త తనిఖీలు చేయండి**

**కలెక్టర్ చిత్రా మిశ్రా**

చిగురుమామిడి, ప్రభాత వార్త :

యాసంగి ధాన్యం కొనుగోళ్లకు కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం రోజున చిగురుమామిడి మండలం పీచుపల్లి, లంబాడిపల్లి గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్, ఆర్డీవో మహేశ్వర్, సివిల్ సప్లై ఆఫీసర్ నర్సింగరావు, డీఎం రజనీకాంత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగాకలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని అన్నారు. అకాల వర్షాల కారణంగా ఎటువంటి నష్టమూ వాటిల్లకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అన్ని కేంద్రాల్లో తూకం, తేమ యంత్రాలు సరిగ్గా పనిచేసేలా చూడాలని, ఎక్కడైనా మరమ్మతులకు గురైతే వెంటనే మరొకటి ఏర్పాటు చేయాలని కోరారు. ఎండ తీవ్రత దృష్ట్యా వీలైనంత మేర ఉదయం, సాయంత్రం వేళల్లో కొనుగోలు చేపట్టాలన్నారు. రైతులు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెడికల్ కిట్లు, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, ఏఎన్ఎం సేవలు అందుబాటులో ఉంచాలని అన్నారు. గత ఏడాది కొనుగోలు కేంద్రాల్లో రోజువారీగా ధాన్యం కొనుగోళ్ల గణాంకాలను పరిశీలిస్తూ ప్రస్తుత యాసంగి కొనుగోళ్లకు అదేవిధంగా సన్నద్ధం కావాలని సూచించారు. ప్రత్యేక అధికారులు పర్యవేక్షి ంచాలి మండలాల వారీగా ధాన్యం కొనుగోళ్లను మండల ప్రత్యేక అధికారులు, రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు సంయుక్తంగా పర్యవేక్షి ంచాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించి ఏర్పాట్లు పర్యవేక్షి ంచాలని, కొనుగోళ్ల రిజిస్టర్లు తనిఖీ చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని అన్నారు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సమన్వయంతో కొనుగోలు పూర్తయిన ధాన్యం త్వరితగతిన మిల్లింగ్ కోసం వెళ్లేలా చూడాలని, కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా ధాన్యం కుప్పలు, రికార్డులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. యంత్రంతో ధాన్యంలోని తేమశాతం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని డీసీఎస్వోను ఆదేశించారు. కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్, వివిధ శాఖల అధికారులు, గ్రామాల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.



# అడవి లో 'దున్న'కాండ (దహనం)

**మండలం లో మిస్టరీ గా మరిన అరుదైన అడవి దున్నల మరణం.**

**.హత్యలా? ప్రమాదాలా?**

**అడవి దున్నల మరణంపై వీడని మిస్టరీ**

**ఖాకీల కళ్లుగప్పి వేటగాళ్ల వీరవిహారమే కారణమా..?**

**గతంలో కరెంట్ షాక్ లు జరిగిన సంఘటనలు..**

**వరుస ప్రమాదాలు జరుగుతున్నా మారని తీరు..**

**అటవీ శాఖ ఇకనైనా మేల్కొనేనా?**

**సరిహద్దు పంచాయతీల్లో వన్యప్రాణుల ప్రాణాలు గాలిలో.. బాధ్యత ఎవరిది?**

బీర్ పూర్ ప్రభాత వార్త.

ప్రకృతి ప్రసాదించిన అరుదైన సంపద అడవి జంతువుల రక్షణలో అటవీ శాఖ ఘోరంగా విఫలమవుతోంది. జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం రంగసాగర్ గ్రామ శివారులో అరుదైన అడవి దున్నలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. ఈ ఘటనపై అటవీ శాఖ అధికారులు అవలంబిస్తున్న గోప్యత, వారి పనితీరుపై అనేక అనుమానాలకు తావిస్తోంది.

**ఏం జరిగింది?..**

ధర్మపురి రేంజ్ పరిధిలోని 641వ కంపార్ట్‌మెంట్‌లో రెండు అడవి దున్నలు ప్రాణాలు కోల్పోయాయి. స్థానికుల కథనం ప్రకారం.. ఈ మరణాలు సహజమైనవి కావు అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకే చోట రెండు అడవిదున్నలు మరణించడం పలు అనుమానాలకు తావిస్తోంది. అక్కడ మరణించిన దున్నాలలో ఒక అడవి దున్న శరీరాన్ని కాల్చి వేయగా, మరొక అడవి దున్నను కాల్చి ఆధారాలు రూపుమాపడానికి దుండగులు కట్టెలు పేర్చి సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. బుధవారం రోజున అటవీ శాఖ అధికారులు రంగసాగర్, మేడారం గ్రామ శివారుల్లో భారీ ఎత్తున తనిఖీలు నిర్వహించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

**మిస్టరీగా మారిన మరణాలు:**

సహజ మరణాల,వేటగాళ్లా? కరెంట్ షాక్ ల.?బీర్ పూర్ మండలంలో గత కొంతకాలంగా వరుసగా విద్యుత్ ఘాతాల వల్ల సంఘటనలు జరుగుతున్న, కొన్నిచోట్ల వేటగాళ్లు కరెంట్ షాక్ తో అడవి జంతువుల హతమార్చుతున్న అధికారులు మేల్కొనకపోవడం గమనార్హం.

**వేటగాళ్ల దందా..**

మామూళ్ల మత్తులో ఉన్న అధికారులు వేటగాళ్లకు పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో మండలంలో జరిగిన సంఘటన చూస్తే విషయం అర్థమవుతుంది అని స్థానికులు తెలుపుతున్నారు.

**కరెంట్ షాకులు.**

.పొలాల చుట్టూ అమరుస్తున్న అక్రమ విద్యుత్ తీగలు ఈ మూగజీవాల ప్రాణాలు తీస్తున్నాయా?వ్యాధుల ప్రభావమా.?లేక ఏదైనా అంటువ్యాధుల వల్ల చనిపోయాయా? అనే కోణంలో ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

అటవీ శాఖ అధికారుల 'నిమ్మకు నీరెత్తినట్లు' తీరుసంఘటన జరిగిన తర్వాత సారంగాపూర్, రాయికల్, బీర్పూర్ మండలాలకు చెందిన అటవీ అధికారులు హుటాహుటిన చేరుకుని పరిశీలించారు. అయితే, ఈ ఘటన ఏ రేంజ్ పరిధిలోకి వస్తుందనే విషయంలో అధికారుల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. బాధ్యత నుంచి తప్పించుకోవడానికే ఒకరిపై ఒకరు నెట్టుకుంటున్నారని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు."అరుదైన అడవి దున్నలు చనిపోతే కనీసం సమాచారం ఇవ్వకుండా గోప్యంగా ఉంచే ప్రయత్నం చేయడం వెనుక ఆంతర్యం ఏమిటి? మండలంలోని రంగసాగర్ గ్రామ అటవీశాఖ అధికారులని ఈ ఘటనపై సమాచారం తెలుసుకోవడానికి ప్రయత్నించగా నిరక్ష ్యంగా ఎక్కడ జరిగిందో తమకు తెలియదని రేచపల్లి పరిధిలో జరిగిందని అసత్య మాటలు చెప్పడం వారి నిరక్ష్యానికి తావిస్తోంది. ఈ సంఘటన గురించి తెలుసుకోవడానికి మరో అటవీశాఖ అధికారి జగిత్యాల రెంజ్ అటవి శాఖ అధికారి ని వివరణ కోరగా ధర్మపురి అటవి రేంజ్ పరిధిలో జరిగినా సంఘటనగా,సంఘటన కు సంబంధించిన పూర్తి వివరాలు తో తెలిపారు. స్థానిక అటవి శాఖ అధికారులు ఈ విషయం పైన సమాధానం ఇవ్వకుండ కాల్ కు జవాబు ఇవ్వకుండా గోప్యంగా ఉంచడానికి ప్రయత్నించడం విడ్డూరం. ఏది ఏమైనా అటవీశాఖ అధికారుల నిరక్ష ్యం వల్లే వేటగాళ్లు బరితెగిస్తున్నారు." – స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పోస్టుమార్టం నివేదిక..**

మరణించిన దున్నలకు స్థానిక వెటర్నరీ వైద్యులతో పోస్టుమార్టం నిర్వహించినట్లు సమాచారం. ఈ నివేదిక వస్తేనే అవి ఎలా అనారోగ్యంతో చనిపోయా, ఏదైనా విష ప్రభావం జరిగిందా, లేక కరెంట్ షాక్ వల్లనా అనేది తేలనుంది. ప్రస్తుతం ధర్మపురి రేంజ్ పరిధిలోని 641వ కంపార్ట్‌మెంట్ పరిధిలో అధికారులు విచారణను ముమ్మరం చేశారు.

**ఇకనైనా మేల్కొంటారా?**

అడవి జంతువుల మరణం కేవలం ప్రకృతి నష్టం మాత్రమే కాదు, అది పర్యావరణ సమతుల్యతకు గొడ్డలిపెట్టు. అధికారులు ఇప్పటికైనా మామూళ్ల మత్తు వదిలి, అటవీ జంతువుల రక్షణకు కఠిన చర్యలు చేపట్టాలని, వేటగాళ్లను కఠినంగా శిక్షి ంచాలని అడవి దున్నల మరణానికి కారణం ఎవరి నిరక్ష ్యం అనేది నిర్ధారించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికులు, మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




# బాధిత మహిళలకు సఖి కేంద్రం రక్షణ కవచంలా నిలవాలి

**ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలి**

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

బాధిత మహిళలకు సఖి కేంద్రం రక్షణ కవచంలా అపన్న హస్తం అందించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.ఆపదలో ఉన్న వారికి ధైర్యము భరోసా కల్పిస్తూ అండగా నిలవాలని సూచించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం సఖి కేంద్రం మేనేజ్మెంట్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సఖి కేంద్రం ద్వారా బాధిత మహిళలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ




ప్రాంతాల్లోనూ సఖి కేంద్రం సేవలపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గృహహింసతోపాటు ఏదైనా హింసకు గురైన మహిళలు బాలికలకు సఖి కేంద్రం అండగా నిలవాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి తత్వమే సేవలందించాలని పేర్కొన్నారు. 181 టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రతి గ్రామంలో అందుబాటులో ఉంచాలని తెలిపారు. బాధిత మహిళలకు కౌన్సిలింగ్, వైద్య సేవలు, తాత్కాలిక వసతి న్యాయ సలహాలు పోలీస్ సహాయం అందించాలని పేర్కొన్నారు. జిల్లాలోని ఎంపీడీవోలు తహసిల్దార్లు ఎంపీవోలు పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి ఆశా కార్యకర్తలు ఇతర సిబ్బందిని ఒక రోజు సఖి కేంద్రానికి పిలిపించి సేవలపై అవగాహన కల్పించాలని సూచించారు. అత్యుత్తమ సేవలకు కేరాఫ్ అడ్రస్ గా సఖి కేంద్రాన్ని తీర్చిదిద్దాలని కలెక్టర్ పేర్కొన్నారు. సఖి కేంద్రానికి సంబంధించి అందించిన సేవలు ఇబ్బంది స్పందించిన తీరు సంక్షేమ అధికారి సరస్వతి వివరించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ కే మహేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిపిఓ జగదీశ్వర్,సోషల్ వెల్ఫేర్ డిడి ఇన్చార్జి తిరుపతిరావు, మెప్మా పీడీ స్వరూప రాణి,బిసిడిఓ అనిల్ ప్రకాష్, సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ లక్షి ్మ, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పుల్లయ్య,లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తనుకు మహేష్,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్మిషన్లు పెంచేలా కృషి చేయాలి

**కలెక్టర్ చిత్రా మిశ్రా**

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

నగునూరులోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కాలేజ్‌లో ఈ విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు మరింత పెంచేందుకు ప్రత్యేకంగా కృషి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. విద్యార్థులకు ఉత్తమ విద్య, సదుపాయాలు అందిస్తూ కాలేజీని అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు.బుధవారం కలెక్టర్ తన ఛాంబర్‌లో కాలేజీ అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాలేజీలో ఉన్న కోర్సులు, విద్యార్థుల సంఖ్య, వసతుల కల్పన తదితర వివరాలను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్‌లు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించి కాలేజీని అత్యుత్తమంగా నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ మాలతి, వైస్ ప్రిన్సిపాల్ పద్మజ, సూపరింటెండెంట్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## అవర్ పవర్ అవర్ ప్లానెట్" థీమ్‌తో విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం.

**.సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకుని భూపతిపూర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో "అవర్ పవర్ - అవర్ ప్లానెట్" థీమ్‌తో పర్యావరణ చైతన్య కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ప్రకృతి పరిరక్షణ ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఎం. స్వప్న మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యంతో గ్లోబల్ వార్మింగ్ తీవ్రత పెరుగుతోందని తెలిపారు. గ్రీన్ హౌస్ ప్రభావం వలన వాతావరణ మార్పులు చోటుచేసుకుంటున్నాయని, భూ కాలుష్యం



భవిష్యత్తులో మానవజాతికి ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. పర్యావరణ రక్షణ కోసం పునరుత్పత్తి వనరులను వినియోగించడం, చెట్లను నాటడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం అత్యవసరమని సూచించారు. చిన్నప్పటి నుంచే ప్రకృతి పట్ల ప్రేమ పెంపొందిస్తే భూమిని కాపాడుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా "సేవ్ ఎర్త్ - సేవ్ ఎనర్జీ" అంశంపై వ్యాసరచన, చిత్రలేఖనం, నినాదాలు, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అలాగే నాటికలు, పాటలు, నృత్య ప్రదర్శనలు, విత్తన బంతుల తయారీ, బట్ట సంచుల పంపిణీ, మానవహారం, చెట్ల నాటకం, ర్యాలీ, ప్రకృతి ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలు విద్యార్థినుల్లో చైతన్యం రేకెత్తించాయి. పోటీల్లో విజేతలైన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎకో ఫ్రెండ్లీ టీచర్ కె. లక్ష్మీతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం..

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శాస్త్రి నగర్, వ్యవసాయ మార్కెట్, కదంబాపూర్, సుద్దాల, రేగడి మద్దికుంట గ్రామాల్లో సింగిల్ విండోల ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారు 1500 ఎకరాల్లో వరి సాగు జరిగిందని తెలిపారు. మక్కల ఉత్పత్తి అధికంగా ఉన్నప్పటికీ ప్రస్తుతం మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రం ఏర్పాటు సాధ్యం కాకపోవడంతో, త్వరలోనే తగిన స్థలం గుర్తించి ప్రత్యేకంగా మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ అధైర్యపడవద్దని, రాష్ట్ర ప్రభుత్వం వారి పక్షాన నిలుస్తోందని స్పష్టం చేశారు. సుల్తానాబాద్ మండలానికి ఇప్పటికే రూ.16 కోట్లకు పైగా బోనస్ అందించామని, గత వర్షాకాలంలో రూ.8.71 కోట్లు విడుదలైనట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోళ్లలో కటింగ్ పేరుతో 15 నుంచి 20 కిలోల వరకు కోతలు విధించేవారని ఆరోపించారు. అయితే ప్రస్తుతం అలాంటి అన్యాయాలకు తావులేకుండా, ఒక్క గింజ కూడా కటింగ్ లేకుండా కొనుగోళ్లు చేపడుతున్నామని పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వరి ధాన్యంలో 15 శాతం తేమ పరిమితిని పాటించాలని సూచించారు. వడగళ్ల వానల నేపథ్యంలో గన్నీ సంచులు, కవర్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే వివిధ రకాల ధాన్యాలకు సంబంధించిన కనీస మద్దతు ధరల పట్టికలను కొనుగోలు కేంద్రాల్లో ప్రదర్శించాలని సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, ఊట్ల వరప్రదీప్, సిద్ధ తిరుపతి, సాయిరి మహేందర్, శ్రీగిరి శ్రీనివాస్, పన్నాల రామన్న, చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, దుగ్యాల సంతోష్ రావు, సీఈఓలు బూరుగు సంతోష్, సతీష్, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ పోర్టల్ సరిచేసి అర్హులందరికీ కార్డులు ఇవ్వాలి

**.ఓదెల,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో ఓదెల కాంగ్రెస్ యువ నాయకుడు అల్లం సతీష్ కలిసి వినతి పత్రం అందజేశారు రాష్ట్ర ప్రభుత్వం పేద కార్మికుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన లేబర్ కార్డు పథకం అమలులో వెబ్ పోర్టల్‌లోపాల వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపా రు చాలా మంది కార్మికులు ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్నప్పటికీ మొదట రిజిస్ట్రేషన్ చూపించినా, కొంతకాలం తర్వాత వారి వివరాలు డేటాబేస్‌లో కనిపించడం లేదని పేర్కొన్నారు. దీంతో కార్మికులు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఈ ప్రక్రియలో దళారులు డబ్బులు వసూలు చేస్తున్నారని, కొందరు అధికారులు కూడా కమిషన్‌లతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఫోటోగ్రఫీ వృత్తిలో ఉన్నవారు, ఎల్ఈడి స్క్రీన్ ఆపరేటర్లు, లైటింగ్ విభాగం కార్మికులు సహా అనేక మంది సినీ, ఇతర రంగాల కార్మికులకు ఇప్పటికీ లేబర్ కార్డు లు



లేవని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే లేబర్ పోర్టల్‌లో సాంకేతిక లోపాలను సరిచేసి డేటా భద్రత కల్పించడంతో పాటు అర్హులైన వారందరికీ ఉచితంగా లేబర్ కార్డులు అందించాలని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కోరిన వెంటనే ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీ దనా కిషోర్ కు తగు ఆదేశాలు జారీ చేశారని అల్లం సతీష్ తెలిపారు

# కరీంనగర్ మేయర్ ను సన్మానించిన బిజెపి నాయకులు

**జూలపల్లి, ప్రభాతవార్త:**

జూలపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర దేవస్థానంలో బుధవారం కొలగాని శ్రీనివాస్ కరీంనగర్ మేయర్ కి తెలుకుంట ఉపసర్పంచ్, తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు దావు సంపత్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరీంనగర్ మేయర్ శ్రీనివాస్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కమిటీ నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, కొంకణాల జ్యోతి బన్, జిల్లా నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్, మండల నాయకులు కొప్పుల మహేష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యం



**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:**

రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు కొత్తపల్లి సర్పంచ్ పేర్క రిజ్వా సంతోష్ అన్నారు. పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రైతుల పంట పొలాల కోసం చెరువు నుండి నీరు పారే థోని శిథిలావస్థకు చేరి ఆయకట్టు రైతులకు పెద్ద సమస్యగా మారిందని ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ కు ఇటీవల వినతిపత్రం అందజేశారు. దీనిపై సకాలంలో స్పందించిన ఇరిగేషన్ ఏఈలు శివ, పవన్ బుధవారం థోనీని సర్పంచ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ థోనీ పునరుద్ధరణ చేసి, రోడ్డు డ్యాం నిర్మాణం చేపట్టి ప్రక్కకు కాలువ నిర్మిస్తే బాగుంటుందని అధికారులకు వివరించారు. దీనివల్ల నీటి పారకం సాఫీగా జరగడమే కాకుండా దారి ఏర్పాటు అయ్యే అవకాశం ఉంటుందని, రైతులకు, ప్రక్క గ్రామం మూలసాలకు వెళ్లేందుకు కూడా సులువు అవుతుందని తెలిపారు. థోనీ నిర్మాణం కోసం సకాలంలో స్పందించిన ఇరిగేషన్ అధికారులకు సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పలు రైల్వే స్టేషన్ల అభివృద్ధికి కృషి చేయాలి



**ఓదెల,ప్రభాతవార్త:**

ఓదెల మండల పరిధిలోని రైల్వే సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ నాయకులు బైరి రవి గౌడ్, మాజీ సర్పంచ్ ఢిల్లీ శంకర్ తో కలిసి పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ డివిజనల్ రైల్వే మేనేజర్ గోపాలకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసినారు బుధవారం సికింద్రాబాద్ నుండి పెద్దపల్లి వరకు నిర్వహించిన రైల్వే ఇన్స్పెక్షన్ సందర్భంగా కొలనూర్ వద్ద ఏర్పాటుచేసిన సమావేశం సందర్భంగా రైల్వే మేనేజర్ గోపాలకృష్ణ తో కొలనూర్, ఓదెల, పోత్కపల్లి ప్రాంతాల్లో ఫ్లైఓవర్లు మంజూరు చేయాలని, మండల పరిధిలోని రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయాలని తెలుపుతూ అలాగే హరిపురం అండర్ గ్రౌండ్ సమస్య పై వివరించారు అలాగే ప్రయాణికులకు అవసరమైన మౌలిక సదుపాయాలను పెంచడంతో పాటు, పలు ముఖ్య రైళ్లను స్థానిక స్టేషన్లలో ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ సమస్యలను రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని డివిజనల్ రైల్వే మేనేజర్ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాల ప్రజలు, రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలిక మృతికి అధికారుల నిర్లక్ష్యమే కారణం

**"పెద్దపల్లి, ప్రభాతవార్త:**

బాలిక మృతికి అధికారుల నిర్లక్ష్యమే కారణం అని తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య, రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం, ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్, కమిటీ సభ్యులు కె రాజు, కాంపల్లి అంజయ్య, భూపెల్లి సుధాకర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని ఇటుక బట్టీ వద్ద సోమవారం వీధి కుక్కల దాడిలో దివ్య బేహర అనే బాలిక మృతి చెందిన ఘటనపై స్పందించారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన బాబుర్ బెహరా, సరస్వతి దంపతులు ఇక్కడ కూలీలుగా పనిచేస్తూ నివసిస్తుండగా, ఆడుకుంటున్న వారి కుమార్తెపై కుక్కలు దాడి చేసి చంపడం తీవ్ర విషాదమని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యాలు, ప్రభుత్వ అధికారులు కార్మికుల భద్రతను విస్మరించడం వల్లే ఈ ఘటన జరిగిందని ఆరోపించారు. మృతి చెందిన బాలిక కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇటుక బట్టీ యజమానిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, వలస కూలీల నివాస ప్రాంతాల్లో తక్షణమే భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ విజయ రమణారావు.

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని గుండ్లపల్లి , కనగర్తి, మడక, పోత్కపల్లి, శానగొండ, బాయమ్మపల్లి, ఇందుర్తి, గుంపుల తో పాటు గూడెం గ్రామాల్లో బుధవారం సింగిల్ విండో సొసైటీ, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల మూడు నెలల కాలంలో పెద్దపల్లి నియోజకవర్గంలో వరి ధాన్యం కటింగ్ లేకుండా కొనుగోలు చేయడంతో పాటు మద్దతు ధరకు ధాన్యము కొనుగోలు చేస్తున్నామని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాల్వ శ్రీరాంపూర్, ఓదెల మండలాల రైతులు వేసవిలో సాగునీరు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ఈ మండలాల రైతులకు సాగునీటికి గడ్డి పోసంత ఇబ్బంది కూడా రానీయలేదు అన్నారు. ప్రస్తుతం రైతులు ఇక నీరు మాకు వద్దు అంటున్నారన్నారు రైతుల పంటల విషయంలో గాని, వరి ధాన్యం కటింగ్ విషయంలో గాని, రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నాను అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా 40 కిలోలకు ధాన్యం బస్తాకు మూడు నుంచి పది కిలోల వరకు వరి ధాన్యం కటింగ్ చేసి రైతుల పొట్ట కొట్టారని ప్రస్తుతం తాను ఎమ్మెల్యే గా గెలిచినప్పటి నుంచి ఇప్పటివరకు ఏ ఒక్క రైతుకు వరి ధాన్యం కటింగ్ లేకుండా మిల్లులకు ధాన్యం అందించడం జరుగుతుంది అన్నారు. ప్రస్తుతం రైతులు హార్వెస్టర్ వరి పంట కోస్తున్నప్పుడు చెత్త రాకుండా చూసుకోవాలి అన్నారు. పొత్కపల్లిలో మార్క్ ఫెడ్ ద్వారా మక్కల కొనుగోలు కేంద్రం నడుస్తుందని ఓదెలలో కూడా మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత రైతులు కోరారని తప్పకుండా సబ్ సెంటర్ ఏర్పాటు చేస్తానని అన్నారు. ఓదెల మండలంలో 2024 2025 లో 6 కోట్ల 67 లక్షలు అలాగే 2025 2026 సంవత్సరంలో సన్న వడ్లకు రైతులకు 13 కోట్ల 52 లక్షల బోనస్ రావడం జరిగింది అన్నారు గత ప్రభుత్వం రైతులకు బోనస్ ఇస్తానని మోసం చేసింది అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తొమ్మిది రోజులలోనే తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా ఎకరాకు 6000 చొప్పున రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్ల అప్పు చేసిన అప్పులకు అసలు, వడ్డీ కడుతూ రైతులకు రైతు బోనస్, రైతు భరోసా, రైతు రుణమాఫీ తో పాటు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది అన్నారు. ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇవ్వడంతో సీడ్ కంపెనీలు రైతుల పండించిన సీడ్ వరి ధాన్యమునకు క్వింటాలకు రెట్టింపు ధర ఇస్తూ హార్వెస్టర్ కటింగ్, బెరుకులు వేరడం, పంటకు కొట్టే మందులకు కూడా సీడ్ కంపెనీలే భరిస్తున్నాయి అనడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుకు బోనస్ ఇవ్వడమే దీనికి నిదర్శనం అన్నారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రభుత్వంలో 24 గంటల కరెంటు ఇవ్వడం లేదని తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని కెసిఆర్ మాటలన్నీ అబద్ధాల మూటలే అన్నారు. ప్రభుత్వమునకు సూచన చేయవలసిన కెసిఆర్ అభండాలు వేస్తే ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరు అన్నారు గత బిఆర్ఎస్ పరిపాలనలో ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో సాగునీరు అందక పంటలు ఎండి పశువులు మేసే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో ఈ రెండు సంవత్సరాల మూడు మాసాలలో తాను ఎమ్మెల్యేగా రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ సాగునీరు పుష్కలంగా అందిస్తున్నామని ప్రస్తుతం పంటలు బాగా పండి ఇక సాగునీరు మాకద్దు అంటూ రైతులే స్వయంగా చెప్పడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు రైతుల పక్షాన ఉండి వారి సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ సాగర్ రెడ్డి, మార్కెట్ చెర్మన్ కూర మల్లారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్,పలు గ్రామాల సర్పంచ్లు పిట్టల రవికుమార్, పుప్పాల స్వప్న శంకర్, చొప్పరి సంధ్యారాణి కుమార్, ఆవాల ప్రసాద్, అంబాల సారమ్మ కొమురయ్య, జీల రాజు, పడాల భాగ్యలక్ష్మి రాజు, కంకణాల లావణ్య భాస్కర్ రెడ్డి, రంగు మల్లేశం గౌడ్,ఊరకొండ సమ్మక్క, సిట్ల రాము, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు నాయకులు డాక్టర్ డి రాజన్న, అంకం రమేష్,బోడకుంట శంకర్, చొప్పరి రాజయ్య ఊరకొండ వినయ్ బైరి రవి బొంగోని శ్రీనివాస్ గౌడ్ నీర్ల శ్రీనివాస్ ఇరుకుల్ల శ్రీనివాస్ తిప్పారపు సంపత్ గోపతి ప్రవీణ్ నాగపూరి రవి రాచర్ల రాకేష్ రాపల్లి రాజయ్య వంగ శ్రీనివాస్ వంగ రవీందర్, కస్ రెడ్డి మహేందర్ రెడ్డి పుచ్చకాయల వీరారెడ్డి మల్లారెడ్డి మార్కెట్ డైరెక్టర్లు, ఉపసర్పంచ్లు, రైతులు పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శుక్ల అత్యాధునిక శస్త్ర చికిత్సలు

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల కేంద్రానికి చెందిన వంగల కనకమ్మ అలాగే లక్షెట్టిపేట్ మండలానికి చెందిన తోట సూరక్క కి ఉచిత కంటి శుక్ల అత్యాధునిక శస్త్ర చికిత్సలు (ఫాకో..కోత,కుట్టు లేకుండా) చల్మెడ ఆనందరావు ఆసుపత్రి కరీంనగర్ లో బుధవారం విజయవంతంగా నిర్వహించారని ఓదెల నేత్రవైద్య సహాయకులు లగిశెట్టి వంశీ తెలిపారు వారికి ఉచిత రవాణా భోజన వసతులు కల్పించామన్నారు ఉచిత కంటి శస్త్ర చికిత్సలకు సహకరించిన లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్ కు వంగల కనకమ్మ తోట సూరక్క కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇంకా ఎవరైనా కంటిలో పొరలు ఉన్నవారు నేరుగా సంప్రదిస్తే వారికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామన్నారు

## సిద్దేశ్వరస్వామి గిరిప్రదక్షిణకు పోటెత్తిన భక్తులు



బచ్చన్నపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

సిద్దేశ్వర స్వామి గిరి ప్రదక్షిణకు భక్త జనసంద్రం పోటెత్తింది. రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి. ఎటు చూసినా భక్తులే. పిల్లలు, పెద్దలు, వృద్ధులు, మహిళలు అనే తేడా లేకుండా మండేఎండలో కాళ్లకు చెప్పులు లేకుండా శివనామ స్మరణచేస్తూ గిరి ప్రదక్షిణ చేశారు. బచ్చన్నపేట మండలం కొడవటూరు గ్రామంలోని శ్రీ సిద్దేశ్వర స్వామి గుట్ట భక్తి సంద్రమైంది. స్వామివారి కృపకోసం భక్తులు భారీగాతరలి వచ్చి గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. సుమారు 5కిలోమీటర్ల మేర గుట్ట చుట్టూ కాలినడకన నిర్వహించిన ఈ గిరి ప్రదక్షిణలో భక్తులు భక్తి పారవశ్యంతో నిండిపోయారు. కార్యక్రమాన్ని ఆలయ అధికారులు సమర్థంగా నిర్వహించారు. భక్తులకు తాగునీరు, అవసరమైన సదుపాయాలు కల్పించి కార్యక్రమాన్ని సజావుగా సాగించారు. కార్యక్రమంలో ప్రధానఅర్చకులు ఓం నమశివాయ, ఈవో చిదం వంశీ, సర్పంచ్ నీల కవిత, మాజీ సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి, లక్ష్మీకాంత్, నీలమురళి, నిమ్మకరుణాకర్ రెడ్డి, వివిధ గ్రామాల నుండి భక్తులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృతి

దేవరుప్పుల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :



జనగామ సూర్యాపేట రాష్ట్ర రహదారిపై బ ు ద . ఎ ా ం ం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన సీతారాంపురం సమీపంలో చో ట ు చే స ు క ు ం ది. దేవరుప్పుల ఎస్ఐ ఊర సృజన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి జిల్లా గ్రేహౌండ్స్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న గుండాల మండలం బ్రాహ్మణపల్లికి చెందిన ముత్యం మహేష్ (26) సీతారాంపురం సమీపంలో రోడ్డుపై ఆగిఉన్న లారీకి ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. కానిస్టేబుల్ మహేష్ తన అమ్మమ్మ ఊరైన సూర్యాపేట జిల్లా తిరుమలగిరికి వెళ్లి తిరిగి తనపల్సర్ బైక్‌పై వస్తున్న క్రమంలో రోడ్డుపై నిర్లక్ష్యంగా ఆగిఉన్న లారీని తెల్లవారుజామున 2.45నిమిషాలకు తగలడంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృత్యువాత పడ్డట్టు ఎస్సై వెల్లడించారు. మహేష్ అన్నముత్యం గోపాల్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసునమోదు చేసుకుని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించినట్టు ఆయన వివరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సృజన్ కుమార్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ కుట్రలకు హైకోర్టు తీర్పు చెంపపెట్టు

తుర్కపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

కాంగ్రెస్ కుట్రలకు హైకోర్టు తీర్పు చెంప పెట్టని బీఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేష్, మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ లు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక హక్కులను సహజ న్యాయ సూత్రాలను తుంగలో తొక్కడమే కాకుండా కనీస విచారణ లేకుండా ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక చెల్లదని, న్యాయస్థానం స్పష్టం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టని అన్నారు .కాలేశ్వరం వంటి బృహత్తర పథకంలో వందలాదిమంది కాంపోనెంట్లో మేడిగడ్డ ఒకటని కేవలం రెండు పిల్లర్లు కుంగితే లక్ష కోట్లు కొట్టుకుపోయాయంటూ కాంగ్రెస్ గత రెండేళ్లుగా గ్లోబల్ ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నాంసాని సత్యనారాయణ, ఇమ్మడి మల్లప్ప, భాస్కర్ నాయక్, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ ముత్యాలు, ఉపసర్పంచులు మల్లేష్, భాస్కర్, నాయకులు సాదుల్లా, వెంకట చారి, తుపాకీ బాలరాజు, యాదగిరి పాల్గొన్నారు ప్రాథమిక హక్కులను, సహజ న్యాయ సూత్రాలను తుంగలో తొక్కడమే కాకుండా, కనీస విచారణ లేకుండా ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక చెల్లదని న్యాయస్థానం స్పష్టం చేయడం ప్రభుత్వానికి చెంపపెట్టు అని ఆయన అభివర్ణించారు. కాళేశ్వరం వంటి బృహత్తర ప్రాజెక్టులో వందలాది కాంపోనెంట్లలో మేడిగడ్డ ఒకటని, కేవలం రెండు పిల్లర్లు కుంగితే లక్ష కోట్లు కొట్టుకుపోయాయంటూ కాంగ్రెస్ నాయకులు గత రెండేళ్లుగా ఖిగోబెల్స్ఖి ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించిందని మండిపడ్డారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతన్నలను ఎంతో ఆదుకొని కొన్ని వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చిందని అందులో భాగమే ఈ కాలేశ్వరం ప్రాజెక్ట్ అని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలను కంటిమీద కునుకు లేకుండా చేస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బచ్చన్నపేట ఎస్ఐగా ఎ.శ్రీకాంత్ నియామకం

బచ్చన్నపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండల కొత్త సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎ.శ్రీకాంత్ నియమితులయ్యారు. ఈమేరకు ఉన్నతాధికారుల నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. శ్రీకాంత్ ప్రస్తుతం వరంగల్ కమిషనరేట్ పరిధిలోని ఏఆర్ విభాగంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు.బచ్చన్నపేటలో పనిచేస్తున్న ఎస్ఐ బదిలీ కావడంతో, ఆస్థానంలో శ్రీకాంత్‌ను ప్రభుత్వం నియమించింది. వీరు త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్నారు.

## ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలు మి న్న

తుర్కపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలు మిన్న అని ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో మల్కాపురం, బిలియా నాయక్ తండ బద్దూ తండా, జగ్య తండా లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సదుపాయాల గురించి పాఠశాల ప్రత్యేకతల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే బోధన డిజిటల్ తరగతులు, సైన్స్ ల్యాబ్, గ్రంథాలయం ఉండడం వల్ల గత సంవత్సరం 10వ తరగతిలో 100 ఉత్తీర్ణత సాధించగలిగినట్టు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల్లో ప్రభుత్వ పాఠశాల పట్ల మక్కువ చూపే విధంగా ప్రేరణ కల్పించాల్సిందిగా గ్రామ సర్పంచి తో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసచారి, అంబాజీ ,సీఆర్పీ భాస్కర్ పాల్గొన్నారు

# పోతారం పాఠశాలకు కొత్త శోభ

## వైట్ వాష్ చేయించి, వస్తువులను అందజేసిన దాతలు

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం పోతారం ఎంపీపీఎస్ పాఠశాల అభివృద్ధికి దాతలు చెల్కల జితేందర్ యాదవ్, కటకం శ్రీనివాస్ చేసిన కృషి పట్ల గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు. పాఠశాల మొత్తానికి వైట్ వాష్ వేయించడంతో పాఠశాల ప్రాంగణం సరికొత్తగా మారి విద్యార్థులకు చదువుకోవడానికి అనువైన వాతావరణం నెలకొంది. దీనితో పాటు, పూర్వ ప్రధానోపాధ్యాయులు కటకం శ్రీనివాస్




పాఠశాలకు సైన్ బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు 20 ప్లేట్లు, 20 కంపాస్ బాక్సులను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సత్తయ్య మాట్లాడుతూ.. గ్రామస్తుల భాగస్వామ్యం ఉంటేనే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జితేందర్ యాదవ్, శ్రీనివాస్ చేసిన ఈ సహాయం ఎంతో గొప్పదని కొనియాడారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించినందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## రైతులను నిలువునా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

ముత్తారం, ప్రభాతవార్త:



సీఎం రేవంత్ రైతులను మరోసారి మోసం చేసి నిలువునా ముంచారని ముత్తారం మండల బీ.ఆర్.ఎస్ అధ్యక్షుడు పోతు పెద్ది కిషన్ రెడ్డి బుధవారం ఆయన ఒక ప్రకటనలో ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నదాతల ఆశలపై నీళ్లు చల్లారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 ఏళ్లు గడిచినా కేవలం ఒక్కసారి మాత్రమే పెట్టుబడి సాయం అందించి రైతులను నిలువునా ముంచిందని విమర్శించారు. భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూరిపల్లిలో రైతుబంధు ఇస్తామని ప్రకటించి, తీరా ఒక్క ఎకరానికే ఇవ్వడం రైతులను హేళన చేయడమేనని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ హయాంలో రైతాంగానికి ఎలాంటి కష్టం రాకుండా చూసుకున్నారని, సీజన్ ప్రారంభానికి ముందే పూర్తి స్థాయిలో రైతుబంధు అందించిన ఘనత ఆయనదేనని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం పంట కోతలు పూర్తయ్యే సమయంలో నామమాత్రంగా సాయం ప్రకటించి రైతులను నట్టేట ముంచుతోందని, రేవంత్ రెడ్డి తీరును రైతులందరూ గమనించాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# మంథని ఆర్‌టిసి డిపోలో సమ్మె సక్సెస్

## నిలిచిపోయిన బస్సులు -ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు

మంథని ప్రభాతవార్త:

తెలంగాణ వ్యాప్తంగా టిజిఎస్ ఆర్ టిసి జేఏసీ నాయకులు ఇచ్చిన సమ్మె పిలుపుమేరకు బుధవారం మంథని డిపోలో ఆర్టిసి బస్సులు నిలిచిపోయి, కార్మికులు చేపట్టిన సమ్మె సక్సెస్ అయింది. ప్రభుత్వంతో ఆర్టీసీ కార్మిక సంఘం నాయకులు జరిపిన చర్చలు విఫలం కావడంతో ముందుగా ప్రకటించినట్లుగానే కార్మికులు సమ్మె బాట పట్టారు దీంతో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని డిపోలలో బస్సులు బయటకు రాకుండా నిలిచిపోయాయి. ఆర్టిసి యజమాన్యం ప్రత్యేక చొరవ తీసుకొని ప్రైవేటు డ్రైవర్లతో బస్సులు తిప్పుతున్నారు. సమ్మె ప్రభావంతో





మంథని డిపో బస్సులు పూర్తిస్థాయిలో నడవకపోవడంతో ప్రయాణికులు తీవ్రవస్థలు ఎదుర్కొన్నారు. బస్టాండ్ దగ్గర బస్సుల కోసం పడి కాపులు కాశారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలవకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినప్పటికీ ప్రయాణికులకు పూర్తిస్థాయిలో రవాణా సౌకర్యం అందలేదు. ఆర్టీసీ జేఏసీ నాయకులు సమ్మెను ఉధృతం చేశారు. మొదటిరోజు సమ్మె విజయవంతం కావడంతో కార్మికులందరూ డిపో వద్దకు చేరుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రధానమైన 32 డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించాలని కార్మికులు డిమాండ్ చేశారు.అయితే అవి ప్రయాణికుల రద్దీకి సరిపోకపోవడంతో చాలామంది ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించవలసి వచ్చింది ఈ సమ్మె లో జె ఏ సి నాయకులు కేకే రెడ్డి, ఐలయ్య, రమేష్, మహిళా కార్యదర్శి ఇంతియాజ్ బేగం తో పాటు పలువురు జేఏసీ నాయకులు ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు

## ఓబి మట్టి టిప్పర్ ఢీకొని సింగరేణి కార్మికునికి తీవ్ర గాయాలు

రామగిరి ప్రభాతవార్త





రామగిరి మండలంలోని పన్నూరు గ్రామపంచాయతీ పరిధి లో సింగరేణి చెక్ పోస్ట్ వద్ద నేషనల్ హైవే రోడ్డుకు ఓబి మట్టిని తరలిస్తున్న టిప్పర్ ఢీకొని సింగరేణి కార్మికుడి కి బుధవారం తీవ్రగాయా లయ్యాయి. ఏ ఎల్ పి మైన్ లో విధులు నిర్వహించే రామగిరి మండలం ఆదివారం పేట గ్రామానికి చెందిన కొమ్ము సందీప్ అనే సింగరేణి కార్మికుడు పి షిఫ్టు వెళ్తున్న సమయంలో దీదీవీ 9997 నెంబర్ గల టిప్పర్ డ్రైవర్ అజాగ్రత్తగా నడిపి బైకు ను ఢీకొట్టడంతో కొమ్ము సందీప్ కు కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో కార్మికుడు కాలు, చెయ్యి విరిగి తీవ్ర గాయాలు కాగా స్థానిక సింగరేణి డిస్పెన్సర్ కి ప్రథమ చికిత్సకు తరలించగా అక్కడినుండి గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య చికిత్స కోసం హైదరాబాదుకు తరలించడం జరిగింది.సంఘటన స్థలానికి రామగిరి పోలీసులు చేరుకొని టిప్పర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించగా ఆ జాగ్రత్తగా నడిపిన డ్రైవర్ పై కేసు నమోదు చేయడం జరిగింది. ప్రతిరోజు సింగరేణి ఓబీ మట్టి టిప్పర్లతో నేషనల్ హైవే రోడ్డుకు వేలాది టిప్పర్లు ఓబీ మట్టి తరలిస్తున్నారు. ఎప్పటికీ రద్దీగా ఉండే పన్ను ఎక్స్ రోడ్ జీఎం కార్యాలయం రహదారి ఏ ఎల్ పి మైన్ కార్మికులు జీఎం కార్యాలయాల లో విధులు నిర్వహించే ఉద్యోగులు, జేఎన్టీయూ విద్యార్థులు, నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే రహదారి మీదుగా నిత్యం వేల మట్టి టిప్పర్లు నడుస్తుండడంతో దుమ్ము ధూళితో ఇబ్బందులు పడాల్సి పరిస్థితి ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు జరుగుతు న్న సింగరేణి అధికారులు, మరియు సంబంధిత కాంట్రాక్టర్ స్పందించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఓబి మట్టి తరలించే రూటు ను మార్చి ప్రమాదాలు నివారించాలని పలువురు కోరుతున్నారు.

## కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు మద్దతు ధర

రామగిరి ప్రభాతవార్త

ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న దాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. బుధవారం రామగిరి మండలం లోని నాగ పెల్లి, పన్నూర్, కల్వచర్ల (గొల్లపల్లి) బేగంపేట్ గ్రామాల తోపాటు కమాన్పూర్ మండలం లోని సిద్దిపల్లె, పెంచికల్ పేట్ , కమాన్పూర్, గుండారం, రాజాపూర్ నాగారం, శాల పల్లె, గొల్లపల్లి, ములకలపల్లి, రొంపి కుంట గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి రైతులు మద్దతు ధర పొందాలని, రైతు పండించే ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసాగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, సర్పంచులు, రేండ్ల శారద కుమారస్వామి, కొండవేన దివ్యా సుధాకర్, మంతెన చంటి, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్



ఇనగంటి భాస్కరరావు, డైరెక్టర్లు సిద్ధం మురళీకృష్ణ, గుగులోత్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, సంతోష్ తో పాటు తదితరులున్నారు.

## హిందూ ధర్మ రక్షణకు నడుం బిగిద్దాం :చిదానందగిరి స్వామీజీ

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా

: హిందూ ధర్మ రక్షణకు ప్రతి హిందువు నడుం బిగించాలని . చిదానందగిరి. స్వామీజీ పిలుపునిచ్చారు. బుధ వారం మండల కేంద్రంలోని జరిగిన హిందూ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ హిందుత్వము మానవాళి హితం కోరే ధర్మమని, హిందువు మతతత్వవాది కాదని ఆయన చెప్పారు. మతం వేరు, ధర్మం వేరు అని పేర్కొన్నారు. హిందువుగా హిందూ ధర్మాన్ని, సంస్కృతిని తెలుసుకుని ఆచరించాలని వివరించారు. కుటుంబం నుండి పరివర్తన కొరకు మహిళలు పాటుపడాలని కోరారు. దేవాలయాలను శక్తివంతము చేయాలని అన్నారు. హిందువులు కులాల వారీగా విభజించబడడం హేయమని, హిందువులు సమైక్యంగా కలిసి జీవించాలని అన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్ ఎస్ ఎస్ . విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ మాట్లాడుతూ దేశంలో హిందూ సంఘటన అవసరమని చెప్పారు. హిందువులు స్వాభిమానం, దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. దేశభక్తి సంస్థ ఆర్.ఎస్.ఎస్. అని, దేశభక్తులను తయారుచేయటమే ఆర్.ఎస్.ఎస్. వందేళ్ళుగా చేస్తుందని వివరించారు. పంచపరివర్తనతో కుటుంబంలో మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కుటుంబ జీవన విలువలు, సామాజిక సమరసత, స్వదేశీ, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు అందరము పాటించాలని పేర్కొన్నారు. సమ్మేళనంలో పాఠశాల విద్యార్థులచే వేయబడిన నాటికలు, సాంస్కృతిక




నృత్యాలు అందరిని ఆకట్టుకున్నవి. సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం తో, భజనలతో సమ్మేళనం ఆద్యంతం ఆనందంగా ,కోలాహలంగా జరిగింది. హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొల్లా శ్రీదేవి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ఏం సి చైర్మన్ రాముడి తిరుపతిరెడ్డి, ఆర్ఎస్ఎస్ జిల్లా సహ కార్యవాహ ప్రయాకరావు నాగరాజు, సమితి అధ్యక్ష,కార్యదర్శి... యాంసాని రాఘవులు, పులి కిషన్ రెడ్డి భీమిని రవీందర్, జూపాక ఉమామహేశ్వర్ ,పెద్దిరెడ్డి వీరారెడ్డి, దంతనపల్లి చిన్నస్వామి.. ముల్కోజు వెంకన్న ,తోట శ్రీధర్, పిల్లలమర్రి రాములు, చిలువేరు సంపత్.. శ్రీనివాస్, అమృత్ ,రమేష్ వెంకటేష్ రమేష్, పురుషోత్తం... తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓకు అవమానం వార్తపై విచారణకు ఆదేశం

## డిప్యూటి సీఈఓను ఆదేశించిన సీఈఓ దీక్షారైనా

## వార్త ప్రభావం



తల్లాడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ కు అవమానం.. ఇలాంటి సంఘటనలు జరగడం మండల చరిత్రలో ఇదే తొలిసారి.. అంటూ మూడు రోజుల క్రితం వార్త దినపత్రికలో వార్త రాగా జిల్లా పరిషత్ సీఈఓ దీక్షా రైనా డిప్యూటి సీఇఓను సంఘటనపై విచారించి, 48 గంటల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సంఘటనపై ఓ పంచాయితీ కార్యదర్శి ఎర్రుపాలెం మండలం, తక్కెళ్ళపాడు పంచాయితీకి బదిలీ కాగా, మరో ఇద్దరు కార్యదర్శులను మండలంలోనే బదిలీ చేశారు. సంఘటనపై 24 గంటల్లోనే నివేదిక సమర్పించాలని పేర్కొనగా ఎంపిడిఓ శ్రీధర్‌రాజు మంగళవారం ప్రజాభవన్ హైద్రాబాద్‌లో చేయూత, ఎన్ఎఫ్‌బిఎస్ పథకాలపై నిర్వహించిన సమీక్షకు వెళ్ళడంతో కొంత జాప్యం జరిగిందని తెలిసింది. 18వ తేదీన మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సంఘటనలో ఎంపిడిఓ కు అవమానంతో పాటు కంట తడి పెట్టిన సంఘటన పై ఎంపిఓ సురేష్‌బాబు పరిస్థితిని చక్కబెట్టడంలో విఫలమయ్యారని, సిబ్బంది కూడా పరోక్షంగా అవమానం జరిగేలా ప్రోత్సహించారని ఎంపిడిఓ తన సహచరుల అధికారుల వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇరవై రోజుల క్రితం ఈజీఎస్ పనుల సమీక్షలో మహిళా కార్యదర్శులు ముచ్చటించుకుంటుండగా తాను మందలించి, సమావేశంలో వివరణ కోరి సంఘటనను ముగించగా దొంగలు పడ్డ ఆరె నెలలకు కుక్కలు మొరిగిన చందంగా ఎంపిడిఓ పథకం ప్రకారం మినిస్ట్రీరియల్ సిబ్బంది కార్యదర్శిని రెచ్చగొట్టి ఉసి గొల్పగా ఆ సంఘటన వెనుక ఉన్న పనిపాటా లేని ఉద్యోగులు మాత్రం ఎంచక్కా సంఘటనపై మండల పరిషత్ కార్యాలయంలోనే స్పెషలాఫీసర్ గదిలో ఎంజాయ్ చేసినట్లు తెలిసింది. మొన్నటి వరకు ఆ గదిని ఐఏఎస్, ఐపిఎస్ క్యాంప్ కార్యాలయంలో వంట గదిగా మార్చిన సంఘటన మరువక ముందే తాజాగా మద్యం సేవించారనే ఆరోపణలు వినవిస్తున్నాయి. కొంత మంది తమ తండ్రుల వారసత్వ ఉద్యోగాలతో పాటు వారి మరణానంతరం కారుణ్య నియామకాలు పొందిన వారు బాధ్యతాయుతంగా వ్యవహరించకుండా వెకిలి చేష్టలతో ఇలాంటి సంఘటనలు జరగడానికి కారకులవుతున్నారనే విమర్శ కూడా లేకపోలేదు. తన వల్ల పంచాయితీ కార్యదర్శులకు ఏమైనా బాధ కలిగిఉంటే క్షమాపణ కోరిన ఎంపిడిఓ తనకు మాత్రం సిబ్బంది వల్లే అవమానం జరిగినట్లు ప్రభాత వార్తకు వివరించారు. తన వల్ల సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది కలగలేదని ఉన్నతాధికారులకు వివరించినట్లు తెలిసింది. ఏది ఏమైనా తల్లాడ మండల చరిత్రలో మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 18న జరిగిన సంఘటన పంచాయతీ రాజ్ శాఖకే మచ్చ తెచ్చేలా ఉందనే విషయాన్ని పంచాయితీ రాజ్ అధికారుల్లో చర్చ జరుగుతోంది. గ్రామ స్థాయిలో పంచాయితీ కార్యదర్శి, మండల స్థాయిలో ఎంపిడిఓ అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించే అధికారులు కాగా వీరు వ్యవహరించిన తీరుకు చూసిన వారు జరిగిన సంఘటనపై అసహ్యించుకుంటున్నారు.

# ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి





నర్సంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

ఆర్టీసి కారినమకులకు కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫేస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఏఐటియుసి సభ్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి మునీశ్వర్ అన్నారు. బుదవారం ఆయన సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ ప్రజా రవాణా ప్రైవేటీకరణ వ్యవస్థను అడ్డుకోవడం కోసం ముందు వరుసలో ఉంటామని తెలిపారు. అదేవిధంగా కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన న్యాయమైనహామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మిపథకాన్ని 6 గ్యారెంటీలో భాగంగా రెండు కోట్ల మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అమలుపరుస్తున్న కార్మికులను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఎండనక వాననక చలి అనక అధిక పని గంటలు పని చేస్తున్న కార్మికులను ఆదుకోవాల్సింది పోయి చోద్యం చూస్తుందన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం 90 కంప్లీట్ అయి ఉంది అపాయింట్మెంట్ డేట్ ఇస్తే సరిపోతుంది దానికోసం ఆలస్యం చేస్తూ కార్మికుల జీ వి త ా ల త ో ఆటాడుకుంటుందన్నారు. ఇది ప్రజా ఉద్యమంగా మారుతుందని ప్రజా రవాణా వ్యవస్థను తీవ్ర ఆటంకం కలగనుందని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిపో ఎంప్లాయిస్ యూనియన్ సెక్రెటరీ లాడే శ్రీకాంత్, తెలంగాణ ఉద్యమకారుడు వేముల రవి, ఏఐటియుసి, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# మరోసారి దాతృత్వం చాటుకున్న ఉప్పరపల్లి గ్రామస్తులు



చెన్నారావుపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు ముందు వరుసలో ఉండే మండలంలోని ఉప్పరపల్లి గ్రామస్తులు మరోసారి దాతృత్వాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన కుక్కల రాజు ఇటీవల మృతిచెందగా కొన్ని సంవత్సరాల క్రితం అతని భార్య సరిత మృతి చెందింది. ఈ క్రమంలో ఇంటర్ చదువుతున్న రమ్య సిందులు అనాదలుగా మిగిలారు. ఇదే విషయంపై వాట్సాప్ గ్రూప్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ఆధ్వర్యంలో సమాచారాన్ని కుక్కల కుమార్ పరికి మధూకర్‌ల ద్వారా సేకరించి గ్రామ గ్రూప్‌లో చేరవేశారు. వీరి దుస్థితికి గ్రామంలోని వివిధ వర్గాలకు చెందిన 57 మంది దాతలు స్పందించి ముందుకు వచ్చారు. వారి ద్వారా సేకరించిన రూ.54000 బాలికల పేరా పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేసిన పత్రాలను బుదవారం వారికి అందించారు. అలాగే స్థానిక అమీనాబాద్ మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ వంతు సహకారం అందించారు. కాగా దాతలు స్పందించి ముందుకు రావడం పట్ల వారి బందువులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే కాకుండా గతంలో సైతం వాట్సాప్ గ్రూప్ ద్వారా దాతలు ముందుకు వచ్చి ఆర్థిక భరోసా కల్పించి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఊడ్గుల శ్రీనివాస్, మహ్మద్ షరీఫ్, కుక్కల చేరాలు, పరికి మధూకర్, రాజు, మేర్గు హరి, కుక్కల కుమార్, కుక్కల మమత తదితరులు పాల్గొన్నారు.

# పురుషులకూ ఉచితం సమ్మె ప్రభావం.. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం

## పెద్దపల్లి జిల్లాలో రవాణా వ్యవస్థ దెబ్బతిన్నది

## కండక్టర్లు లేకపోవడంతో టికెట్ల జారీ నిలిపివేత



గోదావరిఖని, ప్రభాతవార్త:

తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె ప్రభావం పెద్దపల్లి జిల్లాలో తీవ్రంగా కనిపిస్తోంది. సమ్మె కారణంగా జిల్లాలోని పలుచోట్ల ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గోదావరిఖని డిపో నుంచి అద్దె బస్సులను రంగంలోకి దింపారు. తాత్కాలికంగా డ్రైవర్లను ఏర్పాటు చేసి, పోలీసు బందోబస్తు మధ్య ఈ బస్సులను నడుపుతున్నారు. అయితే కండక్టర్లు అందుబాటులో లేకపోవడంతో టికెట్ల జారీ పూర్తిగా నిలిచిపోయింది. దీంతో పురుషులు సహా ప్రయాణికులందరూ టికెట్లు లేకుండానే బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఉచిత ప్రయాణం కల్పించబడటంతో కొంతమంది ప్రయాణికులు ఊరట చెందుతున్నప్పటికీ, బస్సుల కొరత కారణంగా రద్దీ అధికంగా కనిపిస్తోంది. ప్రభుత్వం, ఆర్టీసీ అధికారులు పరిస్థితిని సమీక్షిస్తూ సమ్మె పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# నాణ్యతతో సకాలంలో పనులు పూర్తి చేయాలి

## కాంట్రాక్టర్లు, అధికారులకు అదనపు కలెక్టర్ అరుణశ్రీ ఆదేశాలు





గోదావరి ఖని,ప్రభాతవార్త:

నగరాభివృద్ధి పనులను నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె. అరుణశ్రీ ఆదేశించారు. బుధవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో అభివృద్ధి పనుల పురోగతిపై కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే పూర్తయిన పనులను తక్షణమే రికార్డుల్లో నమోదు చేసి, బిల్లుల చెల్లింపుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పనులను కూడా నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని, పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎస్ఈ గురువీర, ఈఈ రామన్ తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో ( గోదావరిఖని క్రైమ్), ప్రభాతవార్త:



అతివేగంగా వచ్చిన లారీ మోటార్ సైకిల్‌ను ఢీకొట్టిన ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడి సోదరుడు తెలిపిన వివరాల ప్రకారం.. రామగుండం అయోధ్య నగర్‌కు చెందిన అంకారపు మహేష్ మంగళవారం రాత్రి తన పల్సర్ బైక్‌పై మంథని నుండి ఎన్టీపీసీకి తిరిగి వస్తుండగా, సుందిళ్ల చెరువు కట్ట వద్ద ఈ ప్రమాదం జరిగింది. గోదావరిఖని నుండి మంథని వైపు వెళ్తున్న టీఎస్ 22 టి ఏ 1599 నంబర్ గల లారీ, మహేష్ బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మహేష్ ఎడమ మోకాలి చిప్ప, ఎడమ భుజం మరియు ఎముకలకు తీవ్ర రక్త గాయాలయ్యాయి. వెంటనే బాధితుడిని చికిత్స నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా, ప్రమాదానికి కారణమైన లారీ శ్రీనివాస్ అనే డ్రైవర్ నడుపుతున్నట్లు, అది తిరుమల ట్రాన్స్‌పోర్ట్ సంస్థకు చెందినదిగా గుర్తించారు. బాధితుడి సోదరుడు అంకారపు నరేష్ ఫిర్యాదు మేరకు గోదావరిఖని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హుజురాబాద్ డంపింగ్ యార్డ్‌పై భారీ ఆందోళన..

**కమలాపూర్‌కు కూడా ముప్పు:**

**50 కిలోమీటర్ల మేర కాలుష్యం ప్రభావం...**

**స్వచ్ఛమైన గాలి మన హక్కు:**

**భవిష్యత్ తరాల ఆరోగ్యానికి ముప్పు.**

**.25 ఎకరాల మాటున 500 ఎకరాల కుట్ర:**

**కార్పొరేట్లకు అప్పగింత ఆరోపపార్టీలకతీతంగా పోరాటం చేయాలి:**

**ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విజ్ఞప్తి.**

ప్రభాత వార్త..కమలాపూర్:

హుజురాబాద్‌లో ప్రతిపాదిస్తున్న డంపింగ్ యార్డ్ వల్ల హుజురాబాద్‌కే కాకుండా కమలాపూర్ మండలానికి కూడా తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం రైతులు, ప్రజాప్రతినిధులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన ఆయన డంపింగ్ యార్డ్ వల్ల ఈ ప్రాంత భవిష్యత్తు పూర్తిగా ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు.

**ఉమ్మడి జిల్లా చెత్త అంతా మన గుమ్మం ముందుకేనా?**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చెత్తను శనిగరం, లక్ష్మీ మ్మపురం, కమలాపూర్, ఉప్పల్, అంబాల, గూడూరు, ఉప్పలపల్లి గ్రామాల మీదుగా తరలించే ప్రణాళిక ఉందని తెలిపారు. అభివృద్ధి పేరుతో పల్లెలను చెత్త కుప్పలుగా మార్చే కుట్రను సహించేది లేదని స్పష్టం చేశారు. మన ఊర్లు వ్యర్థాల డంపింగ్ సెంటర్లు కావు, మనుషులు బతికే ప్రదేశాలు. దీనివల్ల వాతావరణ కాలుష్యం పెరిగి పంట దిగుబడులు తగ్గిపోతాయని, రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. చెత్త వాహనాలు రోజూ వందల సంఖ్యలో మన ఊర్ల మీదుగా వెళితే రోడ్లన్నీ కలుషితమవుతాయి. ఆ దుర్వాసనతో పొలం గట్టున కూడా నిలబడలేని పరిస్థితి వస్తుంది.

**స్వచ్ఛమైన గాలి మన హక్కు**

స్వచ్ఛమైన గాలి పీల్చుకునే పరిస్థితి లేకుండా పోతుందని, భవిష్యత్ తరాల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు మనం నోరు మెదపకపోతే రేపు మన పిల్లలు ఊపిరితిత్తుల జబ్బులతో, చర్మ వ్యాధులతో బాధపడాల్సి వస్తుంది. డంపింగ్ యార్డ్ నుండి వచ్చే విష వాయువులు, కలుషితమైన నీరు భూగర్భ జలాల్లో కలిస్తే ఆ నీటిని తాగి మనుషులే కాదు, పశువులు కూడా రోగాల బారిన పడతాయి. పల్లె అంటేనే ప్రశాంతత, పచ్చదనం. ఆ పల్లె పేరు చెబితేనే కాలుష్యం గుర్తుకు వచ్చే పరిస్థితి తెస్తామంటే ఒప్పుకునేది లేదు.

భూములకు రేటు ఉండదు, బతుకుకు బాట ఉండదు

డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల భూముల ధరలు పూర్తిగా క్షీ ణిస్తాయని, వ్యవసాయ భూములను కొనుగోలు చేయడానికి ఎవరూ ముందుకు రారని పేర్కొన్నారు. తాత ముత్తాతల నుంచి కాపాడుకుంటూ వస్తున్న భూమి రేపు అమ్ముదామన్నా కొనేవాడు ఉండడు. బ్యాంకులో తాకట్టు పెట్టి అప్పు తెచ్చుకునే పరిస్థితి కూడా ఉండదు. ఈ డంపింగ్ యార్డ్ ప్రభావం 50 కిలోమీటర్ల మేర ఉంటుందని, హుజురాబాద్‌తో పాటు కమలాపూర్ మండలంలోని ప్రతి గ్రామం దీని కాలుష్యం కోరల్లో చిక్కుకుంటుందని తెలిపారు. అందువల్ల ఈ సమస్యపై పార్టీలకతీతంగా, ప్రతి ఒక్కరూ గళం విప్పాలని పిలుపునిచ్చారు. ఇది రాజకీయం కాదు, మన ఉనికి కోసం చేసే ఉద్యమం.

**నేడు 10 కిలోమీటర్ల పాదయాత్ర:**

ఐక్యతను చాటుదాం డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా జేఏసీ ఆధ్వర్యంలో నేడు 10 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోతిరెడ్డి పేట పోచమ్మ గుడి నుంచి ప్రారంభమై సిర్సపల్లి, హుజురాబాద్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు పాదయాత్ర కొనసాగుతుందని చెప్పారు. ఇది మన నిరసనను ప్రభుత్వానికి తెలియజేసే పాదయాత్ర. మన ఊరిని కాపాడుకోవడానికి వేసే ప్రతి అడుగు భవిష్యత్తుకు భరోసా. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, యువకులు, మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మన గొంతు గట్టిగా వినిపిస్తేనే పాలకులు దిగి వస్తారు. 25 ఎకరాల మాటున 500 ఎకరాల మతలబు ప్రభుత్వం ఇప్పటికే టెండర్లు పిలిచిందని, దీనిపై అధికారులను తాను కలిసినట్లు తెలిపారు. ప్రజల నుంచి కూడా డంపింగ్ యార్డ్ వద్దనే డిమాండ్ వస్తే ప్రభుత్వం వెనక్కి తగ్గే అవకాశం ఉందన్నారు.

**అధికారికంగా 25 ఎకరాల భూమి సేకరణ**

అంటున్నప్పటికీ వాస్తవానికి 500 ఎకరాలు సేకరించి ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ప్రజల భూములు లాక్కుని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే కుట్ర జరుగుతోంది. ఆదాని గ్రూపుకు అప్పగించి వేల కోట్లు దండుకునే ప్లాన్ ఇది అని అనుమానం వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ వల్ల ఈ ప్రాంతం సర్వనాశనం అవుతుందని, పచ్చని పల్లెలు కాస్తా కాలుష్య కాసారాలుగా మారిపోతాయని, ప్రజలంతా పార్టీలకతీతంగా కలిసి పోరాటం చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు. మన గాలి, మన నీరు, మన నేలను కాపాడుకోవడం మనందరి కనీస బాధ్యత. ఈ పోరాటంలో గెలవకపోతే మన తర్వాతి తరాలు మనల్ని క్షమించవు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ మహంకాళిని సన్మానించిన కాంగ్రెస్ నేతలు..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

జమ్మికుంట మున్సిపల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ దేశిని స్వప్న కోటి స్వగృహానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బుధవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ చైర్మెన్ మహంకాళి స్వామిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామగుండం కార్పొరేషన్ చైర్మన్ మహంకాళి స్వామి మాట్లాడుతూ తాను చిన్నప్పటి నుండి ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన, ఈ ప్రాంత నాయకులంతా కూడా ఎన్ ఎస్ యు ఐ అప్పటి నుండి నా మిత్రులని, రానున్న రోజుల్లో నామినేట్ పదవులలో తప్పకుండా ఈ ప్రాంతంలో కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ జిల్లాకు సంబంధించిన బీసీ సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్న, ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబుల సహకారాలతో తప్పకుండా న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తన వంతు సహాయ సహకారాలు ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులకు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశినీ కోటి, సుంకరి రమేష్, సాయిని రవి, ముద్దమల్ల రవి, బొంగోని వీరన్న, రాంరెడ్డి, అజయ్, రామ్మూర్తి, మున్సిపల్ కౌన్సిలర్లు మాచర్ల రాజు, ఇంగిత అశోక్, యాట్ల సునీత అశోక్, కాంగ్రెస్ నాయకులు పొన్నగంటి మధు, నాగేంద్ర, రమేష్, ప్రణయ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# గ్రామాల్లో వరి ధాన్యం.... కొనుగోలు కేంద్రాల ప్రారంభం.

వీణవంక , ప్రభాత వార్త:

వీణ వంక మండలం లోని బ్రాహ్మణపల్లి,కనపర్తి గ్రామాల్లో బుధవారం ఐ కి పీ ఆధ్వర్యములో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా గ్రామ సర్పంచులు మండల కుమార్ ,మహకల ఉమా ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలో ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలని కోరారు.



# కమలాపూర్ మండలంలో మక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**రవాణా చార్జీలపై ఆగ్రహం:**

**క్వింటాల్‌కు రూ.36కు బదులు రూ.15నే ఇస్తున్న వైనం.**

**.రైతుకు రావాల్సిన ప్రతి రూపాయి అందాలి:**

**కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్..**

**అన్నదాతకు అండగా అందరూ కలిసి పని చేయాలి:**

**ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..**

కమలాపూర్: ప్రభాత వార్త..

రైతు కష్టానికి ప్రతిఫలం దక్కాలనే లక్ష ్యంతో హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో మక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఘనంగా ప్రారంభించారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. గూడూరు, కమలాపూర్, మర్రిపల్లిగూడెం గ్రామాల్లో ఈ కేంద్రాలను ప్రారంభించి రైతులకు భరోసా ఇచ్చారు.

**మూడు చోట్ల కొనుగోలు కేంద్రాలు**

గూడూరు గ్రామంలో వ్యవసాయ శాఖ ప్రాథమిక సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కమలాపూర్ గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మక్కజొన్న కొనుగోలు కేంద్రం, ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే మర్రిపల్లి గూడెం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పంట చేతికొచ్చిన వెంటనే రైతు ఇబ్బంది పడకుండా గ్రామాలకే కొనుగోలు కేంద్రాలు రావడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

**పారదర్శకంగా కొనుగోలు జరగాలి:**

ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని అధికారులను ఆదేశించారు. దళారుల ప్రమేయం లేకుండా చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు హామీ ఇచ్చారు. తూకంలో తేడాలు, కోతల పేరుతో రైతును మోసం చేస్తే





సహించేది లేదని హెచ్చరించారు.

**జీపీఆర్ఎస్‌తో కొత్త విధానం**

యూరియా పంపిణీ విధానంలో యాప్‌ను వినియోగిస్తున్నట్లే, రైతులు వరి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించే ప్రక్రియను కూడా ట్రాక్టర్లకు జీపీఆర్ఎస్ అమర్చి యాప్ ద్వారా పర్యవేక్షి ంచాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిపారు. సాంకేతికతను వాడుకోవడం మంచిదే కానీ, అది రైతుకు భారంగా మారకూడదని అన్నారు. అయితే గతంలో మాదిరిగానే సులభంగా కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని కోరారు. రైతు పొలం నుండి కొనుగోలు కేంద్రానికి ధాన్యం తేవడమే కష్టంగా ఉంటే, కొత్త విధానాలతో మరింత ఇబ్బంది పెట్టవద్దని సూచించారు.

**రవాణా చార్జీలపై ఆగ్రహం**

రైతులకు ప్రభుత్వం ట్రాన్స్‌పోర్ట్ చార్జీలుగా క్వింటాల్‌కు రూ.36 చెల్లిస్తున్నప్పటికీ, కాంట్రాక్టర్లు కేవలం రూ.15 మాత్రమే ఇస్తున్నట్లు రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. రైతు చెమట చుక్కకు విలువ ఇవ్వకుండా మధ్యలోనే దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి రైతులకు పూర్తిస్థాయిలో రవాణా చార్జీలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుకు రావాల్సిన ప్రతి రూపాయి అతని జేబులోకి చేరాలని, మధ్యలో దళారులు తినే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ శ్రీనివాస్, ఏపీఓ లలితాదేవి, ఎంపీడీవో గుండె బాబు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్, సర్పంచులు పబ్బు సతీష్, బండి వనజ కళాధర్, కొత్తపెల్లి రాజు, నకీర్త రాజు, రాజేష్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అన్నదాతకు అండగా అందరూ కలిసి పని చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు.